ప్రజాశక్తి
ఆదివారం 17 డిసెంబర్ 2023
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

విశాఖ బాలోత్సవం.. అదుర్స్

- ముగింపు రోజూ అదే సందడి
- ప్రదర్శనలతో ఆకట్టుకున్న చిన్నారులు
- కనువిందుగా జానపద కళారూపాలు

నృత్యాలతో ఆకట్టుకున్న విద్యార్థులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం) మూడు రోజులుగా విశాఖ నగరంలోని సెయింట్ ఆంథోనీ స్కూల్‌లో జరుగుతున్న విశాఖ బాలోత్సవం శనివారంతో ముగిసింది. తొలి రోజు నుంచీ ఈ ఉత్సవం సందడి సందడిగానే సాగింది. శనివారం ఉదయం 10 గంటలకు మట్టి బొమ్మల తయారీతో కార్యక్రమం ప్రారంభమైంది. నాలుగు వేదికలపై సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. గ్రూపు డ్యాన్సుల్లో విద్యార్థులు ఇరగదీశారు. సాంస్కృతిక విభాగంలో క్లాసికల్, సోలో బృంద నృత్యాలు, ఫ్యాన్సీ డ్రెస్, కోలాటం, ఆకట్టుకున్నాయి. జానపద కళారూపాలు కట్టిపడేశాయి. అకడమిక్ ఈవెంట్స్‌లో క్విజ్, తెలుగులో మాట్లాడటం, బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్, ఫైర్ లెస్ కుకింగ్ అంశాలపై పోటీలు చేపట్టారు. పండుగ వాతావరణంలో బాలోత్సవం నిర్వహించారు. వైవిధ్య భరితరమైన అంశాలను ఎంచుకొని ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా ఈ బాలోత్సవం ప్రత్యేకత సంతరించుకుంది. మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ ఫెస్టివల్‌లో విశాఖ నగరానికి చెందిన 130 పాఠశాలల నుంచి సుమారు 6000 మంది చిన్నారులు ఉత్సాహంగా, ఉత్తేజంగా పాల్గొన్నారు. ముగింపు వేడుకలో సెయింట్ ఆంథోనీ స్కూల్ నిర్వాహకులు మిగతా 2లో..

వేషధారణలతో ముచ్చటగొలిపిన విద్యార్థులు

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న జగ్గునాయుడు

27న ఉక్కు రక్షణకు మహా ప్రదర్శన, సభ

- విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : వైజాగ్ స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద తలపెట్టిన దీక్షలు ఈ నెల 27కు వెయ్యి రోజులకు చేరుతున్న సందర్భంగా ఆ రోజు ఉదయం 10 గంటలకు రైల్వే డిఆర్‌ఎం ఆఫీస్ నుంచి జివిఎంసి గాంధీ విగ్రహం వద్దనున్న దీక్షా శిబిరం వరకు ప్రదర్శన, అనంతరం సభ నిర్వహిస్తున్నట్టు విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి వెల్లడించింది. ఈ ప్రదర్శనలో ప్రజలు అత్యధికంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరింది. జగదాంబ వద్దగల ఎన్‌పిఆర్ భవన్‌లో జెఎసి ఆధ్వర్యాన శనివారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఐఎన్‌టియుసి జిల్లా కార్యదర్శి, జెఎసి వైస్ ఛైర్మన్ బోగవిల్లి నాగభూషణం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జెఎసి ఛైర్మన్ ఎం.జగ్గునాయుడు మాట్లాడారు. డిమాండ్ల సాధన కోసం పోరాడుతున్న ఆశా, అంగన్‌వాడీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సచివాలయం సిబ్బందిని పంపించి తాళాలు పగలగొట్టే చర్యలకు పూనుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆశా వర్కర్ల అక్రమ అరెస్టులపై మండిపడ్డారు. కార్మికోద్యమంపై నిర్బంధానికి దిగితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కార్యాచరణను వివరించారు. సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, ఎఐటియుసి జిల్లా ప్రధాన మిగతా 2లో..

20న పోలిపల్లిలో యువగళం ముగింపు సభ

▶ వార్త 2లో..

జీతాల చెల్లింపులో జాప్యంపై నిరసన

▶ వార్త 3లో..

విద్యార్థుల భద్రతా ప్రమాణాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిందే

▶ వార్త 8లో..

జివిఎంసి గాంధీ విగ్రహం ఎదుట కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

బెదిరింపులకు భయపడం

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె వార్త 7లో..

సమస్యలు తెలుసుకుంటూ..

అనకాపల్లిలోకి ప్రవేశించిన లోకేష్ యువగళం పాదయాత్ర

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి, మునగపాక, అనకాపల్లి విలేకరి లోకేష్ యువగళం పాదయాత్ర ప్రజల సమస్యలు తెలుసుకుంటూ శనివారం అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. అనకాపల్లిలో భారీ గజమాలలు, డప్పుశబ్దాలు, బాణసంచా నడుమ టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పీలా గోవింద సత్యనారాయణ, జనసేన ఇన్‌ఛార్జ్ పరుచూరి భాస్కరరావు, బుద్ధ నాగజగదీశ్వరరావు ఘన స్వాగతం పలికారు. జిల్లాలో లోకేష్ యాత్ర శనివారానికి ఆరో రోజు పూర్తి చేసుకుంది. లోకేష్ యాత్రలో అనకాపల్లి నియోజకవర్గంలోని వైసిపి గొలగం సర్పంచ్ చంద్రశేఖర్, ఎంపిటిసి అక్కిరెడ్డి వెంకటరమణ, పాడేరు నియోజకవర్గం లగిసపల్లికి సర్పంచ్ పార్వతమ్మ టిడిపిలో చేరారు. వివిధ తరగతుల ప్రతినిధులు వినతిపత్రాలు ఆయనకు అందజేశారు. అనకాపల్లి వేల్పుల వీధిలో కాపు సంక్షేమ సంఘం, నెహ్రూచౌక్ వద్ద ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ అసోసియేషన్, అనకాపల్లి ముప్పన సిల్క్స్ వద్ద అనకాపల్లి చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ సంక్షేమ సంఘం ప్రతినిధులు, అనకాపల్లి రింగ్ రోడ్డులో బెల్లం వ్యాపారులు, రైతులు వినతిపత్రాలు సమర్పించారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

బిసిల ద్రోహి జగన్

10 శాతం రిజర్వేషన్లు తగ్గించడం ద్వారా 16 వేల మందిని పదవులకు దూరం చేసిన బిసి ద్రోహి జగన్ అని లోకేష్ విమర్శించారు. యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలంలో యువగళం పాదయాత్ర చేస్తున్న ఆయనకు శనివారం అరబుపాలెంలో బిసిలు వినతిపత్రం అందజేశారు.

విద్యార్థుల మధ్య కూర్చున్న లోకేష్

మొదటి పేజీ తరువాయి..

విశాఖ బాలోత్సవం.. అదుర్స్

కళారూపాలతో ఆకట్టుకున్న చిన్నారులు

ఫాదర్ రత్న కుమార్, జన విజ్ఞాన వేదిక సభ్యులు డాక్టర్ రమేష్, అల్లూరి విజ్ఞాన కేంద్రం ట్రస్టీ వివిఎస్.పద్మనాభ రాజు, ఆవాజ్ విశాఖ జిల్లా కార్యదర్శి అష్రఫ్, సామాజిక కార్యకర్త కె.రమాప్రభ, ప్రముఖ చిత్రకారులు చెల్లూరి భాస్కరరావు, రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ ఇంటరాక్ట్ చైర్మన్ వై.మోదాంబికా దేవి, వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ కన్వీనర్ కె.సుశీల, సభ్యులు కొండమ్మ, వార్వా-నివాస్ ప్రతినిధులు అచ్చిరాజు, పిట్టా నారాయణ మూర్తి, ఇన్నర్‌వీల్ క్లబ్ కార్యదర్శి జి.విజయలక్ష్మి, జెసివి సభ్యులు శాంతి, ధారవి, అనురాధ పాల్గొన్నారు. పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

27న ఉక్కు రక్షణకు మహా ప్రదర్శన, సభ

కార్యదర్శి జివిఎస్‌జె అచ్యుతరావు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ఉద్యమం సుదీర్ఘకాలంగా జరుగుతుంటే బిజెపి ఎంపీ జివిఎల్ ఉద్యమాన్ని తప్పుదోవ పట్టించేందుకు ప్రజలను మోసగించే ప్రకటనలు చేయడం సరైంది కాదన్నారు. ప్లాంట్ ప్రైవేటీకరణ చేయబోమని మోడీయే పార్లమెంట్‌లో ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్‌లో ఐదు వేల ఖాళీపోస్టులు తక్షణమే భర్తీచేయాలని, నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలని, మూతపడిన బ్లాస్ట్‌ఫర్నేస్‌ను తెరవాలని, సొంతగనులు కేటాయించాలని, వర్కింగ్ క్యాపిటల్ ఇవ్వాలని కోరారు. ఐఎఫ్‌టియు, హెచ్‌ఎంఎస్, టిఎన్‌టియుసి నాయకులు ఎం.వెంకటేశ్వరరావు, డి.అప్పారావు, కెఎన్.నాగార్జునరావు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ఉండబట్టే విశాఖ ఇంతలా అభివృద్ధి అయ్యిందన్నారు. కార్యక్రమంలో ఎపిసిటియు నాయకులు శంకరరావు, సిఐటియు నాయకులు కె.లక్ష్మి, రైతు సంఘం నాయకులు జి.నాయనబాబు, ఐద్వా, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్, పిఎన్ఎం నాయకులు జి.ప్రియాంక, యుఎస్ఎన్.రాజు, జి.పల్లవి, సుబ్బన్న, వై.రాజు, ఎం.చంటి, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు కె.దాలినాయుడు, ప్రజారోగ్యవేదిక నాయకులు టి.కామేశ్వరరావు, ఇతర జెఎసి నాయకులు కె.మల్లయ్య, పి.కృష్ణ, కె.ఈశ్వరరావు, టి.చిరంజీవి పాల్గొన్నారు.

20న పోలిపల్లిలో యువగళం ముగింపు సభ

- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర ఈ నెల 20న విజయనగరం జిల్లా పోలిపల్లిలో ముగుస్తుందని, ఆ రోజు యువ గళం ముగింపు సభను భారీ ఎత్తున నిర్వహిస్తున్నామని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచి ఆరు లక్షల మంది హాజరు కానున్నట్టు వెల్లడించారు. యువగళం ముగింపు కార్యక్రమ విజయవంతం చేసేందుకు ఉత్తరాంధ్ర టిడిపి నేతలతో జిల్లా కార్యాలయంలో ఆయన శనివారం సమావేశమయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువగళం ముగింపు సభను ఎన్నికలకు శంఖారావం పూరించే సభగా నిర్వహించనున్నట్టు వెల్లడించారు. ఇది రాష్ట్ర భవిష్యత్తు కోసం జరిగే సభ అన్నారు. దీనికి రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజలు స్వచ్ఛందంగా తరలిరానున్నట్టు తెలిపారు. ఆ రోజు కూర్మన్న పాలెం నుంచి లక్షలాది మంది ర్యాలీగా బయలుదేరి యువగళానికి చేరుకుంటారని తెలిపారు. అందుకోసం 16 కమిటీలు వేశామన్నారు. సభకు ఆరు లక్షల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నట్టు తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చేసినట్లేనని, మిగిలింది ఎన్నికల ప్రొసీజర్ అని అన్నారు. వైసిపి అధిష్టానంపై ఆ పార్టీలో తిరుగుబాటు మొదలైందని తెలిపారు. త్వరలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ కలయికతో సభ జరుగుతుందన్నారు. ఆ సభలో ఉమ్మడి మేనిఫెస్టో ప్రకటిస్తామన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నిమ్మకాయల చినరాజప్ప, బండారు సత్యనారాయణమూర్తి, దేవినేని ఉమామహేశ్వరరావు, గంటా శ్రీనివాసరావు, కళా వెంకటరావు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, పి.గణబాబు, ఎమ్మెల్సీలు వేపాడ చిరంజీవిరావు, దువ్వారపు రామారావు, మాజీ ఎమ్మెల్యేలు గండి బాబ్జీ, పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నిర్బంధం.. బరితెగింపు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

'తప్పులు ఎవరైనా చేస్తారు. మూర్ఖులు మాత్రమే వాటిని సరిదిద్దుకోకుండా గడుపుతారు' - రోమన్ వక్త, రచయిత సిసిరో చెప్పిన మాటలు అక్షరాలా నిజం చేసేలాగ మన రాష్ట్ర పాలకుల వ్యవహారం కనిపిస్తోంది. జగన్ పాలనలో కనీస వేతనం అందక అల్లాడుతున్న వేల సంఖ్యలోగల చిరుద్యోగులపై నిర్బంధం నానాటికీ పెరిగిపోతోంది. వేతన జీవుల కనీస బతుకు కోసం సాగిస్తున్న పోరాటం పాలకులకు కంటగింపుగా మారింది. కనీస వేతనాల కోసం విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేసే ఆయాలు, టీచర్లు, ప్రజలకు ఆరోగ్య సేవలు అందించే ఆశా వర్కర్ల తాజా ఆందోళనలు అన్ని తరగతుల ప్రజానీకాన్నీ తట్టిలేపాయి. నిత్యం ప్రభుత్వం అప్పగించే పనుల్లో నిమగ్నం అవుతూ తమ సొంత కుటుంబాలను సైతం లెక్కచేయకుండా గ్రామాలు, పట్టణాల్లో సేవలందించే ఈ తరగతి చిరు ఉద్యోగులపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉండడంపై సమాజంలో మిగతా మధ్యతరగతి, విద్యార్థి, ఇతర తరగతులంతా అంగన్‌వాడీ, ఆశాల ఆవేదన సరైందేనని ముక్తకంఠంతో చెబుతున్నాయి. అంగన్‌వాడీలు అలాగే ఆశా వర్కర్లు తమ డిమాండ్లపై నాలుగేళ్లుగా గొంతెత్తి అడుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోలేదు. దీంతో సెంటర్లకు తాళాలు వేసి ఎక్కడికక్కడ ఆందోళనలకు దిగారు. ముందుగానే పిల్లల తల్లిదండ్రులకూ సమాచారం ఇవ్వడంతో వారి సహకారం కూడా వీరికి లభించింది. ప్రభుత్వం ఒకవైపు పోలీసులను వీరిపైకి ప్రయోగిస్తూ ఇబ్బందులకు గురిచేసింది. ముఖ్యంగా ఆశాలను తీవ్రస్థాయిలో నిర్బంధించి అరెస్టులు చేయగా, అంగన్‌వాడీ సెంటర్లకు అర్ధరాత్రి వేళలో సచివాలయ ఉద్యోగులను పంపించి తాళాలు పగులగొట్టిన ఘటనలకు జగన్ ప్రభుత్వం విశాఖలో పాల్పడడంతో పలువురి విమర్శలకు గురైంది.

కీలకపాత్ర వీరిదే..

బడుల్లో చేర్చేముందు అంగన్‌వాడీ కేంద్రాల్లోకి వచ్చే పిల్లలను సాకడంలో అంగన్‌వాడీలది ప్రత్యేక కృషి. వారికెన్ని ఆర్థిక బాధలున్నా పిల్లలను తీర్చిదిద్దడంలో ఏనాడూ వెనకడుగు వేయలేదు. ఆశా వర్కర్ల విషయానికొస్తే కరోనా కాలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇంకా అనేక చోట్ల వైద్యులు సైతం వదిలేసిన ప్రజానీకాన్ని అక్కున చేర్చుకుని ప్రజలకు కోవిడ్ సెంటర్లలో సేవలు అందించడంలో మంచి కృషి జరిపారు. 2019 ఎన్నికలకు ముందు జరిగిన పాదయాత్ర సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ అంగన్‌వాడీ, ఆశాలు, అలాగే కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ వేతనాలు పెంచడమే కాకుండా రెగ్యులర్ చేస్తానంటూ హామీలు గుప్పించారు. కానీ ఇప్పటికీ వీరి వేతనాలు గొర్రెతోక బెత్తెడు అన్న చందాన ఉంటున్నా ప్రభుత్వానికి పట్టడం లేదు.

అంగన్‌వాడీ, ఆశాలకు ప్రజల సంపూర్ణ మద్దతు లభిస్తోంది. సిపిఎం, సిఐటియు వీరి వెంటే ఉన్నాయి. ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కెఎ.పాల్ జివిఎంసి వద్దకు వచ్చి ఈ మహిళల మధ్య కూర్చొని పోరాటానికి మద్దతు పలికారు.

కేంద్రం వేసిన కమిటీ చేసిన నిర్ణయం ప్రకారం కనీస వేతనం రూ.26 వేలు వీరు అడగడం తప్పా అంటూ జగన్‌ని పాల్ ప్రశ్నించారు. పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చూడడం అంత సులభం కాదని, జగన్ ఒక్కసారైనా అంగన్‌వాడీల మాదిరిగా చేస్తే ఆ కష్టం ఏంటో తెలుస్తుందని 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు అన్నారు.

విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ న్యాయవాదిగా వాసుదేవరావు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, మేధావిగొర్తి వాసుదేవరావు విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ న్యాయవాదిగా నియమితులయ్యారు. విశాఖపట్నం సబ్ డివిజనల్ స్థాయి ఎస్సీ, ఎస్టీయేతర కోటా కింద ఐదుగురు సభ్యుల ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నివారణ కమిటీలో ఆయన స్థానం పొందారు. ఆయన గతంలో కేంద్ర ప్రభుత్వ అధికారిగా పనిచేసి ఉద్యోగ విరమణ అనంతరం బ్యాంక్, లా నిపుణునిగానూ, సామాజిక కార్యకర్తగానూ ప్రజలకు విశేష సేవలు అందిస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలకు క్రీడా సామగ్రి వితరణ

ప్రజాశక్తి-చింతూరు : పొరుగు రాష్ట్రమైన ఒడిస్సాలోని మల్కన్‌గిరి జిల్లా మోటు తాలూకా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా సామగ్రిని ప్రముఖ వనమూలికల వైద్యులు డాక్టర్ జమాల్ ఖాన్ చేతుల మీదుగా శనివారం అందజేశారు.

శరవేగంగా సిసి రోడ్డు నిర్మాణ పనులు

ప్రజాశక్తి - సీలేరు : జీకే వీధి మండలం సీలేరు మేజరు పంచాయతీ పరిధి పార్వతి నగర్‌లో సిసి రోడ్ల నిర్మాణానికి ఎర్త్ వర్క్, మట్టి లెవెలింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని సర్పంచి దుర్జో పేర్కొన్నారు. శనివారం పనులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు.

మహా విశాఖ నగర పాలక సంస్థ

పబ్లిక్ నోటీసు

Rc.No.12029/2014/ACP-II Dt. 16-12-2023

కమీషనర్, మహా విశాఖ నగర పాలక సంస్థ, విశాఖపట్నం వారు ఎన్. హెచ్ -16 నుండి నవోదయ స్కూల్ (వయా రేవల్లపాలెం) వరకు ప్రధాన రహదారికి అనుసంధానించే 80'-0" వెడల్పు గల రహదారిఅభివృద్ధి ప్రణాళికను ఆమోదించియున్నారు. ప్రతిపాదిత రహదారి అభివృద్ధిని చూపుతూ రోడ్డు అభివృద్ధి ప్రణాళికను నిబంధనలు అనుసరించి ప్రతిపాదిత 80' రోడ్డుఎన్. హెచ్ -16 నుండి నవోదయ స్కూల్వరకు సర్వే నెంబర్లు. 188, 191, 192, 195, 196, 214, 212, 201, 202, 230, 204, 205, 206, 209, 210, 211 తయారు చేయడమైనది. ఆమోదింపబడిన మాస్టర్ ప్లాన్-2041 నందు సదరు రోడ్డు 30 మీ.. జి.వి.యం.సి. జి.వో. ఎం. ఎస్. నెం.136, తేది. 08.11.2021.ఈ కార్యాలయము తరుపున ప్రస్తుతము 24 మీ.. (80 అడుగులు) రహదారి అభివృద్ధి ప్రణాళిక (RDP)No. 01/2015 ఆమోదించియున్నారు. ప్రస్తుతముఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారు టి.డి.ఆర్. లు ఆమోదము కొరకు నూతన నిబంధనలు జారిచేసియున్నారు. (Govt Memo.No.2250050/M2/2023, dt. 30.10.2023). ప్రభుత్వము వారు నూతనముగా సడలించిన నిబంధన ప్రకారము రోడ్డు వెడల్పు చేయుటలో కోల్పోయిన నిర్వాహితులకు టి.డి.ఆర్. ఇచ్చుటకు లిస్టు జి.వి.యం.సి. ప్రధాన కార్యాలయము నందు, జోనల్ కార్యాలయము, జోన్-2, మధురవాడ మరియు జి.వి.యం.సి. వెబ్ సైట్ నందు పొందుపరచడము జరిగినది. కావున ఈ లిస్టు ను ప్రతి నందు ఏవైనా అభ్యంతరములు / సూచనలు ఉన్న యెడల జి.వి.యం.సి. ద్వారా ఈ నోటిఫికేషన్ వేడువడిన తేది నుండి 15 రోజులలోపు జి.వి.యం.సి. వారికి తెలియజేయవలెను. అభ్యంతరములు / సూచనలు మొదలగునవి లేని యెడల దీనితో జతపరచిన లిస్టు ప్రతిని ఆమోదము నిబంధనల ప్రకారము తెలుపబడునని తెలియజేయడమైనది.

Sd/- కమీషనర్, జి.వి.యం.సి.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, గాజువాక
E.P.No.15/2022 in O.S.No. 100/2012

మధ్య: శ్రీమతి కండపు లక్ష్మి, భర్త వెంకునాయుడు, వయస్సు 44 సంIIలు, డో.నెం.22-51-1, ఈపువానిపాలెం, పెదగ్యంటాడ, విశాఖపట్నం-530044 . . . వాది / DHR
మరియు: 1.మొల్లి రమణ మరియు ఇద్దరు
2. శ్రీమతి మొల్లి లక్ష్మి
3. మొల్లి అప్పారావు . .ప్రతివాదులు/ JDR
ప్రతివాది /JDR 1,3కు పిటిషన్ నోటీసు
టు: JDR -1: మొల్లి రమణ, తండ్రి వెంకయ్య, వయసు 59 సంIIలు, డో.నెం.22-1-36, ఇయ్యపువానిపాలెం, పెదగంట్యాడ, విశాఖపట్నం
JDR -3: మొల్లి అప్పారావు, తండ్రి రమణ వయసు 32 సంIIలు, డో.నెం.22-1-36, ఇయ్యపువానిపాలెం, పెదగంట్యాడ, విశాఖపట్నం
పైన తెలిపిన వాది/DHR మీ నుండి దావా సొమ్ము రాబట్టుకునే నిమిత్తం, మీ మీద పైన పేర్కొనిన కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, మీ హాజరు నిమిత్తం తేది:29-12-2023 నాటికి కోర్టు వారు మీ హాజరు నిమిత్తం వాయిదా వేసియున్నారు. కావున సదరు తేది:29-12-2023దిన ఉదయం గం.10-30 నిIIలకు మీరు స్వయంగా గాని లేక మీచే సరైన భోగట్టా ఇవ్వబడిన వకీలు ద్వారా గాని పైన కోర్టులో హాజరు కావలెను. అలా కాని యెడల మీ పై వాజ్యం మీ పరోక్షంలో తీర్మానం జరుపబడునని తెలియజేయడం అయినది.
(కోర్టు వారి ఆర్డరు ప్రకారం)
డి.వి.రామారావు అడ్వకేట్,
డో.నెం. 25-1-23/3, గోపాలరెడ్డి నగర్, గాంధీనగర్, గాజువాక, విశాఖపట్నం.
సెల్: 9849595933

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, గాజువాక
E.P.No.24/2023 in O.S.No. 224/2015

మధ్య:
గొందేసి రామిరెడ్డి, తండ్రి లేటు గురప్ప వయస్సు 54 సంII, డో.నెం. 20-12-36, నెల్లిముక్కు, పెదగంట్యాడ, విశాఖపట్నం-44 . . . వాది / DHR
మరియు:
బుచ్చు బాలాజీరెడ్డి . . . ప్రతివాది/JDR
ప్రతివాది /JDRకు పిటిషన్ నోటీసు
టు:
బుచ్చు బాలాజీరెడ్డి, తండ్రి అప్పలరెడ్డి @ అప్పారావు, వయస్సు 55 సంIIలు, ఎంప్లాయి, డో.నెం. 20-12-23, నెల్లిముక్కు పెదగంట్యాడ, విశాఖపట్నం-530044.
పైన తెలిపిన వాది/DHR మీ నుండి దావా సొమ్ము రాబట్టుకునే నిమిత్తం, మీ మీద పైన పేర్కొనిన కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, మీ హాజరు నిమిత్తం తే:05-01-2024ది నాటికి కోర్టు వారు మీ హాజరు నిమిత్తం వాయిదా వేసియున్నారు. కావున సదరు తేది:05-01-2024దిన ఉదయం గం.10-30 నిIIలకు మీరు స్వయంగా గాని లేక మీచే సరైన భోగట్టా ఇవ్వబడిన వకీలు ద్వారా గాని పైన కోర్టులో హాజరు కావలెను. అలా కాని యెడల మీ పై వాజ్యం పరోక్షంలో మీ తీర్మానం జరుపబడునని తెలియజేయడం అయినది.
(కోర్టు వారి ఆర్డరు ప్రకారం)
డి.వి.రామారావు అడ్వకేట్,
డో.నెం. 25-1-23/3, గోపాలరెడ్డి నగర్, గాంధీనగర్, గాజువాక, విశాఖపట్నం.
సెల్: 9849595933

మహారాజశ్రీ భీమునిపట్నం ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 333/2022

Between:
శ్రీ పూసర్ల శ్రీనివాస్ ...వాది
And:
శ్రీమతి అవురు అప్పలనర్సమ్మ (Died) మరియు ఇతరులు ...ప్రతివాదులు
సమన్స్
To
ప్రతివాది నెం.10:
శ్రీమతి అవురు విజయలక్ష్మి,
D/o. లేటు కూర్మారావు,హిందు,వయస్సు 39 సంIIలు, డోర్ నెం.14-10-1, గౌరీ శంకర హోటల్ గంటస్తంభం దరి, మెయిన్ రోడ్డు, భీమునిపట్నం, విశాఖపట్నం జిల్లా.
పైదావాను మీపై మీ కుటుంబసభ్యులపై మీ కుటుంబము నిర్వహించుచున్న హోటల్‌ని ఖాళీ చేయించమని వేసినందున సదరు దావాలో 10వ ప్రతివాది అయిన మీ హాజరు కొరకు తేది. **25-01-2024**న వాయిదా అయివున్నది. ఆ దినమున మీరు ఉII గంII **10.30** నిIIలకు స్వయంగా గానీ, వకీలు ద్వారా గాని పైతెలిపిన కోర్టులో హాజరై మీ ఆక్షేపణలను తెలియజేసుకొనవలెను. లేని యెడల పైదావాలో మీకు ఎటువంటి ఆక్షేపణలు లేవని భావించి శ్రీ కోర్టువారు మీపరోక్షమందు తీర్మాణించెదరని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.
(By Order of the Hon'ble Court)
D.V.S.S.A.N. RAMALINGARAJU
Advocate
#49-28-15, Madhura Nagar, Visakhapatnam

IN THE HONOURABLE COURT OF DISTRICT CONSUMER REDRESSAL COMMISSION-II AT VISAKHAPATNAM.
E.P.53/2023 IN CC.300/2019

Between :
Sri Pentakota Venkata Ramana ... Complainant
And:
M/s Whale India Pvt Ltd., (Elevators/Escalators), represented by its Manager, Visakhapatnam and another ... Opposite Parties
NOTICE/SUMMONS
To.
1) **M/s Whale India Pvt Ltd.,** (Elevators/ Escalators), represented by its Managing Partner Edula, Hindu, having its Corporate Office at D.No.39-24-36, Near Seethamma Gardens, Opposite Water Tank, Madhavadhara, Visakhapatnam-7.
2) **Rajesh Edula,** Hindu, Managing Partner Edula, Hindu, having its Corporate Office at D.No.39-24-36, Near seethamma Gardens, Opposite Water Tank, Madhavadhara, Visakhapatnam-7
... J.Drs/Opposite Parties
Please take notice that the above case was filed by the complainant against opposite parties including. you for causing deficiency of service and the case was stands posted to 11-01-2024 to serve notice to J.Drs/Opposite Parties for your appearance, Therefore, required to appear either in Person or through an Advocate on **11-01-2024** at **10.30 A.M** before the Hon'ble Commission, failing which is both of you will be set ex-parte and the matter will be decided in your absence
(By Order of the Commission)
K.MAHESH, Advocate
Cell No. 99082 26977.

IN THE HON'BLE COURT OF THE SENIOR CIVIL JUDGE, SOMPETA.
E.P.10/2019 in O.S.24/2006

Between:
P. Venkata Rao. --D.Hr.
And:
Chakradhara Sahu And others. --J.Drs.

NOTICE
Under Order-21, Rule-64 C.P.C.

1. **Chakradhara Sahu,** s/o late Guna Sahu, resident of Dolaiputtuga village, P.O: Talatampara, Kanchili Mandal, Srikakulam Dist.
2. **Ratnakara Sahu,** s/o late Gunna Sahu, --rest-do--
Please take notice that the D.Hr. herein filed the above E.P. against you all for realisation of E.P. amount and it stands posted to appearancel of both of you on **21-12-2023 at about 10-30 A.M.** in the above court, you appear either in person or through your Advocate on that day, failing which the matter will be decided as per law.

K.S.PRASAD BABU,
Advocate,
Sompeta.

జీతాల చెల్లింపులో జాప్యంపై నిరసన

రోడ్డెక్కి ప్లకార్డులతో నిరసన చేపట్టిన ఉక్కు ఉద్యోగులు

రోడ్డెక్కి ప్లకార్డులతో నిరసన చేపట్టిన ఉక్కు ఉద్యోగులు

ప్రజాశక్తి-ఉక్కునగరం ఈనెల 15వ తేదీ వచ్చినప్పటికీ తమకు జీతభత్యాలు చెల్లించకపోవడంపై ఉక్కు కార్మికులు, ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు రోడ్డుపైకొచ్చి నిరసన చేపట్టారు. స్టీల్ ప్లాంట్‌లో ఉక్కునగరం పొట్టి శ్రీరాములు విగ్రహం నుండి అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ వరకు వేలాదిమంది ప్లకార్డులు పట్టుకుని రోడ్డు పొడుగునా ఆందోళన చేపట్టారు. కార్మికులు, ఎగ్జిక్యూటివ్ వేతనాల చెల్లింపులో యాజమాన్యం నిర్లక్ష్యం వీడాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌ను నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగానే సొంత గనుల్ని కేటాయించకపోవడంతో ముడి ఖనిజం లేమితో బ్లాస్ట్ ఫర్నేసర్‌ను మూసేశారని, ఉత్పత్తి జరిగి అమ్మకాలు చేస్తూ లాభాలు గడిస్తున్నప్పటికీ కార్మికుల సకాలంలో జీతాలు చెల్లించకుండా వారిలో నైరాశ్యం నింపుతున్నారన్నారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు అటు యాజమాన్యం కానీ ఇటు స్టీల్ ప్లాంట్ డైరెక్టర్లు కానీ సహకరించడం లేదని విమర్శించారు. దీంతో యువ ఎగ్జిక్యూటివ్ ఇప్పటికే చాలామంది ఈ ప్లాంట్‌ను విడిచిపెట్టి వేరే ఉద్యోగాల బాట పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం కళ్ళు తెరిచి సకాలంలో జీతాలు చెల్లింపు, స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ చర్యలుచేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గుర్తింపు సంఘం యూనియన్ నాయకులు ఆదినారాయణ పాల్గొన్నారు.

18 నుంచి సోమవారం జూ పార్కుకు సెలవు

ప్రజాశక్తి - ఆరిలోవ : ఈ నెల 18 నుంచి ఇందిరాగాంధీ జంతు ప్రదర్శన శాలకు ప్రతి సోమవారం సెలవు దినంగా పునరుద్ధరిస్తున్నట్లు జూక్యూరేటర్ డాక్టర్ నందనీ సలారియా ఒక ప్రకటనలో తెలిపారు. కార్తీకమాసాన్ని పురస్కరించుకొని నవంబరు 13 నుంచి నెల రోజులపాటు సోమవారం జూ పార్కును తెరిచి, బుధవారం సెలవుగా ప్రకటించిన సంగతి తెలిసిందే. కార్తీక మాసం ముగిసిపోవడంతో గతంలో మాదిరిగా తిరిగి సోమవారం సెలవును పునరుద్ధరించారు.

సంక్షేమ పథకాలపై ప్రచారం

సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

ప్రజాశక్తి భీమునిపట్నం : జివిఎంసి నాలుగోవార్డు నిడిగట్టు, మండలంలోని తాళ్లవలస, టి నగరపాలెం గ్రామాల్లో శని వారం 'ఏపికి జగన్ ఎందుకు కావాలి" కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని, వైసిపి పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. లబ్ధిదారులకు సంక్షేమ బ్రోచర్లను అందజేశారు. కార్యక్రమంలో నాలుగో వార్డు కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు, ఎంపిపి, డివిఎస్ఎస్ఎన్. రాజు (వాసురాజు), ఎఎంసి చైర్మన్ యలమంచిలి సూర్య నారాయణ, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ డి. పెదబాబు, సర్పంచ్‌లు పొట్నూరు ఛాయా గౌతమి, బోని జగ్గమ్మ, ఎంపిటి సి పల్లా నీలిమ, తాళ్లవలస ఉప సర్పంచ్ బుద్ధరాజు సత్యనారాయణరాజు, చిల్ల హరి పాల్గొన్నారు

అప్పన్నను దర్శించిన ప్రముఖులు

ప్రజాశక్తి- సింహాచలం: సింహాద్రి అప్పన్నను శనివారం పలువురు ప్రముఖులు వేర్వేరుగా దర్శించుకున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రిన్సిపల్ సెక్రెటరీ అరవింద్ ఆనంద్, అండర్ సెక్రెటరీ లవ్‌కుష్ యాదవ్, భీమిలి ఎమ్మెల్యే ముత్యంశెట్టి శ్రీనివాసరావు స్వామి దర్శనానికి రాగా, ఆలయ అధికారులు సాంప్రదాయ ప్రకారం సాదర స్వాగతం పలికారు. సింహాద్రి అప్పన్నకు ప్రత్యేక పూజలు అనంతరం ఆస్థాన మండపంలో అర్చకులు ఆశీర్వదించగా, అధికారులు స్వామి చిత్రపటాన్ని ప్రసాదాన్ని అందజేశారు.

పలు వార్డుల్లో గడపగడపకూ...

సంక్షమ పథకాలను వివరిస్తున్న వైవి.సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - ఆరిలోవ : 13వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పాదయాత్రను వైసిపి రీజనల్ కో ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి ప్రారంభించారు. విశాఖ ఎంపి, వైసిపి తూర్పు సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పాల్గొని ఆరిలోవ కాలనీ, చివరి బస్‌స్టాపు వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాలను వివరిస్తూ, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్, వైసిపి జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, మొల్లి అప్పారావు, విజయ చందర్, వార్డు కార్పొరేటర్లు అక్కరమాని రోహిణి రామన్, కోరుకొండ స్వాతి దాస్ పాల్గొన్నారు.

12వ వార్డులో...

ఆరిలోవ : 12వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి ఆధ్వర్యంలో పెదగదిలి ప్రాంతంలో ఏపికి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు పాల్గొన్నారు. పెదగదిలి కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. సచివాలయంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు.

ఆంధ్రప్రదేశ్ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి -గాజువాక : జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైసిపి ప్రభుత్వపాలనలో దగాపడ్డ ఆంధ్రప్రదేశ్ ను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని టిడిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శనివారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, సిఎం జగన్, వైసిపి మూకలు ఎన్ని అవరోధాలు, అడ్డంకులు సృష్టించినా విజయవంతంగా సాగిన లోకేష్ యువగళం పాదయాత్ర ఈనెల 18న గాజువాక నియోజకవర్గం కూర్మన్నపాలెంలోని టిడిపి పైలాన్ వద్ద ముగుస్తుందని, అంతకు ముందు స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వెయ్యిరోజులకు పైనా నిరాటంకంగా దీక్షలు చేస్తున్న స్టీల్‌ప్లాంట్ కార్మికులు, ఉద్యోగులకు లోకేష్ సంఘీభావం తెలుపుతారన్నారు. ఈ సందర్భంగా స్టీల్‌ప్లాంట్ విషయంలో వైసిపి దొంగనాటకాలను ఎండగడతారన్నారు. యువగళం పాదయాత్ర ముగింపు, 20న బహిరంగసభను జయప్రదంచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్. పార్టీ రాష్ట్రకార్యదర్శి, 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్, కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు, రౌతు శ్రీనివాసరావు, వార్డు ఇన్‌ఛార్జి పులి వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

రక్తదానశిబిరం

రక్తదానం చేస్తున్న నోవల్ పేటెంట్ ఉద్యోగులు

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని గంభీరం ఇండస్ట్రియల్ సెక్టార్‌లోని నోవల్ పేటెంట్ సర్వీసెస్ ఆధ్వర్యంలో రోటరీ బ్లడ్‌బ్యాంకు సౌజన్యంతో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ హిమబిందు మురళి పట్టాభి ప్రారంభించారు. 40 మంది పైగా సంస్థ ఉద్యోగులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ ఉదయ్ తేజ, టీం లీడర్స్ ఎస్‌వివిఎస్ రాజు, నిడిగట్టు శంకర్, ఎస్ చరణ్, జి స్వామి, శంకర్, సాయి పాల్గొన్నారు

కరాటే పోటీల్లో సాయిచరణ్‌కు స్వర్ణం

సాయిచరణ్‌ను అభినందిస్తున్న కరస్పాండెంట్ నరసింగరావు

ప్రజాశక్తి -తగరపువలస : తమిళనాడు, పాండిచ్చేరిలో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో స్థానిక శ్రీకృష్ణా జూనియర్ కళాశాల, ఇంటర్ ఫస్టియర్ ఎంపిసి విద్యార్థి బి.సాయిచరణ్ బంగారు పతకం సాధించాడు. శనివారం కళాశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థి సాయిచరణ్‌ను కళాశాల కరస్పాండెంట్ బి నరసింగరావు, ప్రిన్సిపల్ త్రినాథ్, అధ్యాపకులు

యువగళం సభపై చర్చ

ప్రజాశక్తి -మధురవాడ : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు సందర్భంగా నిర్వహించే సభను విజయవంతం చేయాలని టిడిపి, జనసేన నేతలు పిలుపునిచ్చారు. శనివారం ఎండాడలోని జనసేన కార్యాలయంలో నిర్వహించిన ఉమ్మడి సమావేశంలో బహిరంగసభ జయప్రదానికి ఉమ్మడి కార్యాచరణపై భీమిలి నియోజకవర్గ జనసేన నాయకులు శాఖరి శ్రీనివాస్, టిడిపి ఎనిమిదో వార్డు అధ్యక్షుడు చెట్టుపల్లి గోపి చర్చించారు, పార్టీ కేడర్‌కు సూచనలు చేశారు.

గీతం పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సమ్మేళనంలో పాల్గొన్న గీతం అధ్యక్షుడు శ్రీభరత్

పజాశక్తి -మధురవాడ : హోంకమింగ్ పేరుతో నిర్వహిస్తున్న గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని శనివారం గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ ప్రారంభించారు. దేశ విదేశాలలోఉంటున్న గీతం పూర్వ విద్యార్థులు ఈ ఉత్సవాలకు పెద్దఎత్తున తరలి వచ్చారు. ఈ సందర్భంగా గీతం అధ్యక్షుడు ఎమ్. శ్రీభరత్ గీతం ప్రగతిని, భవిష్యత్ ప్రణాళికలను వివరించారు. గీతం ప్రగతిలో పూర్వ విద్యార్థులు పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ప్రముఖ సంస్థలలో ప్రతిభను చాటుతూ కీలక స్థానాలకు ఎదిగిన పలువురు గీతం పూర్వ విద్యార్థులను అవార్డులతో సన్మానించారు. పారిశ్రామిక వేత్తగా ఎదిగిన గీతం పూర్వవిద్యార్థి గౌతమురాన, పరిశోధన, నూతన ఆవిష్కరణల ద్వారా గీతం కు పేరు తెచ్చిన పూర్వ విద్యార్థి సుజిన్ అంగిని, క్రీడలు, సాంస్కృతిక రంగంలో రాణిస్తున్న బిహెచ్. గ్యారీ, యువ ఆవిష్కర్త మల్లవరపు సూర్యతేజ, మహిళా పారిశ్రామిక వేత్త యార్లగడ్డ గీత, గీతంకు విశిష్ట సేవలు అందించిన ఓ.నరేష్ కుమార్, సేవారంగంలో రాణిస్తున్న వి.కె.వేణుగోపాల్‌లకు విశిష్ట పురస్కారాలను అందజేశారు. సమ్మేళనంలో భాగంగా విద్యార్థుల సాంకేతిక ఉత్పత్తుల ప్రదర్శన, క్రీడా సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. గీతం పూర్వ విద్యార్థుల రాకతో ఇంజనీరింగ్, ఫార్మసీ, సైన్స్, మేనేజ్‌మెంట్, దంత వైద్య విభాగాలలో అధ్యాపకులతో ముఖాముఖి కార్యక్రమాలను నిర్వహించారు. పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో సహ హజరు కావడంతో గీతం ప్రాంగణంలో వినోదాన్ని పంచే స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. మూడేళ్లుగా విశాఖ, హైదరాబాద్ ప్రాంగణాలలో క్రమం తప్పకుండా హోం కమింగ్ పేరిట కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని గీతం పూర్వవిద్యార్థుల సంఘం డిప్యూటీ డైరెక్టర్ పి.నవీన్ తెలిపారు. కార్యక్రమంలో గీతం కార్యదర్శి ఎమ్. భరద్వాజ, గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం, ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై. గౌతమ్రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి. గుణశేఖరన్, గీతం స్టూడెంట్ లైఫ్ డీన్ బాలాకుమార్, వివిధ కళాశాలల డీన్ లు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ గ్రాఫిక్స్‌పై ముగిసిన వర్క్‌షాప్

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ గ్రాఫిక్స్‌పై ఈ నెల 12న ప్రారంభమైన వర్క్‌షాప్ శనివారంతో ముగిసింది. ప్రొఫెసర్ కె రాంజీ పాల్గొని వర్క్‌షాప్ ప్రాధాన్యతను వివరించారు. శిక్షణ పొందిన వివిధ కాలేజీలకు చెందిన 300 మంది విద్యార్థులకు ప్రొఫెసర్ రాంజీ సర్టిఫికెట్లు అందజేశారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎ.చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపల్ ఎ అర్జున్, కన్వీనర్ లక్ష్మీ శ్రామిక, కో కన్వీనర్ పట్నాయక్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ జి.రాము పాల్గొన్నారు

బైజూస్ ట్యాబ్‌ల పంపిణీ

ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న ప్రవీణ్ ప్రకాష్

ప్రజాశక్తి -పిఎం పాలెం.: చంద్రంపాలెం ఉన్నత పాఠశాల వేదికగా విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లా, అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పంపిణీకి 45 వేలు బైజూస్ టాబ్స్‌ను శనివారం ఎంఇఒలకు పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ ప్రకాష్ మాట్లాడుతూ మ్యాథ్స్, సైన్స్ సోషల్ సబ్జెక్టులతో ఇస్తున్న బైజూస్ కంటెంట్‌పై చాలామంది విద్యార్థుల్లో అవగాహన లేదని క్షేత్రస్థాయి పరిశీలనలో వెల్లడైందని, ఇకపై ట్యాబ్లు వాడుతున్న విద్యార్థితోపాటు అధికారులకు అవగాహన ఉండాలన్నారు. ఎంఇఒలు కూడా ట్యాబ్‌లోని ఏదో సబ్జెక్ట్‌లోని పాఠ్యాంశాన్ని ప్రాక్టీస్ చేయాలన్నారు. విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ సమయంలోనే వాటి వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌జెడి జ్యోతి కుమారి, డిఇఒ చంద్రకళ, రాష్ట్ర నోడల్ అధికారి రమేష్ కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయం స్థల పరిశీలన

భీమునిపట్నం : రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయంగా ప్రతిపాదిత స్థలాన్ని, డైట్ భవనాలను విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ శనివారం పరిశీలించారు. స్థానిక ప్రభుత్వ డైట్‌ను సందర్శించి ఛాత్రోపాధ్యాయులతో మాట్లాడారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి, ఎంఎల్‌టి విభాగాన్ని పరిశీలించారు. విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ వెంట డిఇఒ ఎల్ చంద్ర కళ, సమగ్ర శిక్ష ఎపిసి బి శ్రీనివాసరావు, డివిఇఒ రాధ పాల్గొన్నారు.

కొండవాలు ప్రాంతాల్లో 'గుడ్‌మార్నింగ్ నార్త్'

కొండవాలు ప్రాంతాల్లో 'గుడ్‌మార్నింగ్ నార్త్'

ప్రజాశక్తి- సీతమ్మధార : జివిఎంసి 49,50 వార్డుల పరిధిలోని సింగరాయిమెట్ట కొండవాలు ప్రాంతాల్లో గుడ్ మార్నింగ్ నార్త్ కార్యక్రమంలో జివిఎంసి డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ అల్లు శంకరరావు, 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్‌లతో కలిసి ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, నెడ్‌క్యాప్ రాష్ట్ర ఛైర్మన్ కెకె రాజు శనివారం క్షేత్రస్థాయి పర్యటన చేశారు.కొండవాలు ప్రాంతాలలో రక్షణ గోడలు, మెట్లుమార్గాలు, డ్రైనేజీలు, వీధి దీపాలు, కుళాయిలను పరిశీలించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసానిచ్చారు. కార్యక్రమంలో డిఇఇ భరణి, ఎఇలు కృష్ణారావు, అమర్ రెడ్డి, బగాతి విజయ్, శ్రీనివాసరాజు, ఢిల్లీరావు, చంద్రశేఖర్, వేణు, సబ్బవరపు శ్రీను, ఆదిరెడ్డి శ్రీను, శివరాం, సి.హెచ్ శ్రీను,(తినాథ్, ఎవిఎన్ రాజు, రాజేశ్వరి, దిలీప్, బుజ్జి,రాంబాబు, శంకర్ పాల్గొన్నారు.

తలుపులు తీశారంతే...

అంగన్వాడీల్లో సాగని కార్యకలాపాలు
కాపలాగా సచివాలయ పోలీసులు, ఉద్యోగులు
పిల్లలు, లబ్ధిదారులు లేక కేంద్రాలు వెలవెల

పిల్లలు లేక బోసిపోయిన ఎగువపేట అంగన్వాడీ కేంద్రం

ప్రజాశక్తి- భీమునిపట్నం : అంగన్వాడీలు సమ్మెలో ఉన్న పరిస్థితుల్లో కేంద్రాలను తెరిపించేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యల్లో భాగంగా తాళాలను పగలగొట్టి తలుపులు తీసినా పిల్లలు, లబ్ధిదారులు రాని పరిస్థితి. ప్రభుత్వ ఆదేశాలతో సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది తాళాలు బద్దలు కొట్టి కొన్ని అంగన్వాడీ కేంద్రాలను తెరిచినప్పటికీ అవి వెలవెలబోయి కనిపిస్తున్నాయి. జివిఎంసి మూడో వార్డు, ఎగువపేటలో ఉన్న విలీనమైన (బోయివీధి, ఎగువ పేట) అంగన్వాడీ కేంద్రం తలుపులు బద్దలు కొట్టి తెరిచినప్పటికీ, పిల్లలు, లబ్ధిదారులు రాలేదు. కేవలం మహిళా పోలీస్ మాత్రమే తలుపు తీసి కూర్చున్నారు. తమ డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే, వాటిని సామరస్యంగా పరిష్కరించాల్సిన ప్రభుత్వం, ఇలా దౌర్జన్యంగా కేంద్రాల తలుపులు తీయడం వల్ల ప్రయోజనమేంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇదే దూకుడును వారి సమస్యల పరిష్కారంలో చూపాలని అంటున్నారు. మరోవైపు సచివాలయ మహిళా పోలీసులు, విఆర్‌ఒలు, ఇతర సిబ్బంది సైతం అంగన్వాడీ కేంద్రాల్లో విధులు నిర్వర్తించేందుకు అయిష్టత వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే విపరీతమైన పని ఒత్తిడితో సతమతమవుతున్న తమకు, అదనంగా అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ బాధ్యతను అప్పగించడంపై పలువురు పెదవి విరుస్తున్నారు

ఎన్నికల్లో ధన ప్రభావాన్ని నిలువరించాలి

- సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ

మాట్లాడుతున్న మాజీ ఐపిఎస్ అధికారి లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి -తగరపువలస : ఎన్నికల్లో ధన ప్రభావాన్ని నిలువరించాలని సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్, వివి లక్ష్మీ నారాయణ ప్రజలకు పిలుపు నిచ్చారు. శనివారం జివిఎంసి రెండో వార్డు ఆదర్శనగర్‌లో విశ్రాంత ఆర్మీ ఉద్యోగులు నిర్వహించిన విజయ్ దివస్ కార్యక్రమంలో మాట్లాడుతూ, 18ఏళ్లు నిండిన వారంతా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, యువత ఓటుహక్కు ను సద్వినియోగం చేసుకుంటే నచ్చిన, మెచ్చిన పాలకులను ఎన్నుకోవచ్చన్నారు. పట్టణాల కంటే, గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో ఉన్న ఓటర్లే చైతన్యం ప్రదర్శిస్తున్నట్లు ఇటీవల తెలంగాణ ఎన్నికల పోలింగ్ సరళి స్పష్టం చేసిందన్నారు. హైదరాబాద్ మహానగరంలో కేవలం 46 శాతం ఓటింగ్ జరిగితే, మునుగోడులో 93 శాతం ఓటింగ్ జరిగిందని వివరించారు. తక్కువ ఓటింగ్ జరిగితే ఓటు బ్యాంక్ రాజకీయాలకు ప్రోత్సహించినట్లే అన్నారు. ఎలక్ట్రోరల్ బాండ్ల విధానంతో అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలకు పెద్ద మొత్తంలో విరాళాలు వచ్చే అవకాశం ఉందన్నారు. అలాంటప్పుడు సామాన్యులు ఎలా పాలకులు కాగలరని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో సమూల మార్పులు రావాల్సి ఉందన్నారు. మాజీ ఆర్మీ ఉద్యోగులు ఎంఎవి రెడ్డి, కొయ్య గురయ్యరెడ్డి, సోషల్ వర్కర్ వెంపాడ శ్రీనివాసరెడ్డి, వ్యాపార వేత్తరామకోటి పాల్గొన్నారు

నమ్మకమైన స్పెషలిస్ట్ వైద్యసేవలకు 'ఏ ప్లస్'

ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చైతన్యవర్మ



ప్రజాశక్తి- ఉక్కునగరం : అత్యవసర, స్పెషలిస్ట్ వైద్యసేవలన్నీ, సామాన్యులకు అందుబాటులో, అతి తక్కువ ధరలలో కూర్మన్నపాలెంలోని 'ఏ ప్లస్' ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కెవిఎస్. చైతన్యవర్మ తెలిపారు. అత్యవసర వైద్యం కోసం స్థానిక ప్రజలు గాజువాక, విశాఖపట్నం వెళ్లాల్సి వచ్చేదని, దీన్ని దృష్టిలో పెట్టుకుని అన్ని రకాల వైద్యసేవలు ఒకేచోట ఏర్పాటు చేశామన్నారు. జనరల్ మెడిసిన్, గైనకాలజీ, ఆర్థోపెడిక్, కార్డియాలజీ, న్యూరాలజీ, పీడియాట్రిక్స్, ఇఎన్‌టి, ఆప్తమాలజీ, రేడియాలజీ, అన్ కంట్రోల్ సుగర్ ఇలా విభాగాలకు చెందిన వ్యాధులకు స్పెషలిస్ట్ డాక్టర్లతో వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. అధునాతన పరికరాలతో కూడిన ఆపరేషన్ థియేటర్, ఐసియు, 24 గంటల వైద్యసేవలు అందించడానికి 20మంది వైద్యులు, వైద్యసిబ్బంది అందుబాటులో ఉన్నారన్నారు. 2015లో చిన్న క్లినిక్‌గా ఏర్పాటై, తాము అందిస్తున్న నమ్మకమైన వైద్యసేవలతో ప్రజాదరణ పొంది, ఎనిమిదేళ్లలో 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చెందిందన్నారు. డెంగీ, మలేరియా, డయేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులతోపాటు అన్ని రకాల వైద్యసేవలు రౌండ్‌దిక్లాక్ అందించేందుకు ఏప్లస్ ఆసుపత్రి సిద్ధంగా ఉందన్నారు. ఖరీదైన వైద్యసేవలకు బీమా సౌకర్యం లభిస్తుందని డాక్టర్ చైతన్యవర్మ వెల్లడించారు.

అఖిల భారత వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ప్రశాంత్

ప్రశాంత్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపల్

ప్రజాశక్తి- వేపగుంట : అఖిల భారత అంతర విశ్వవిద్యాలయాల వెయిట్‌లిఫ్టింగ్ పోటీలకు నరవలోని విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీకి చెందిన ఎంబిఎ విద్యార్థి బి.ప్రశాంత్ ఎంపికయ్యాడు. ఈనెల 9-12తేదీల్లో రాజమండ్రి ఆదికవి నన్నయ్యవర్సిటీలో జరిగిన సౌత్‌జోన్ పోటీల్లో సత్తాచాటి, వచ్చేనెల 27 నుంచి పంజాబ్‌లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీలో జరగనున్న అఖిలభారత పోటీలకు అర్హత సాధించాడు. ప్రశాంత్‌ను కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీధర్ పట్నాయక్, ఎ. సుబ్బరాజు, వివిధ విభాగాల అధిపతులు, ఫిజికల్ డైరెక్టర్ ఎ.కుమార్, ఎస్.కుశరాజు, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

మాస్టర్ ప్లాన్ రోడ్డుకు
కేబినెట్ ఆమోదంపై హర్షం

ప్రజాశక్తి- కరాస/ వేపగుంట : పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 52వ వార్డులో 30 ఏళ్లగా అపరిష్కృతంగా ఉన్న ఎన్‌హెచ్-16 పాస్‌పోర్టు ఆఫీస్ నుంచి కరాస, అరకు బౌదరా రోడ్డుకు అనుసంధానం చేస్తూ నేతాజీనగర్ కాలనీ రోడ్డును 30అడుగుల నుంచి 60అడుగుల విస్తరణకు మాస్టర్‌ప్లాన్‌కు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపడంపై డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ హర్షం వ్యక్తంచేశారు. నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆడారి ఆనందకుమార్ ఆధ్వర్యంలో పలుమార్లు సిఎం జగన్ దృష్టికి సమస్యను తీసుకెళ్లగా, ఎట్టకేలకు ఆమోదం తెలపడంపై ఆనందం వ్యక్తం చేశారు. సిఎం జగన్‌తోపాటు వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి విడదల రజని, మంత్రులు గుడివాడ అమర్నాథ్, ధర్మాన ప్రసాదరావు, జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మకు కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి నిధులు రూ 39 లక్షలతో 11వ వార్డు గాంధీనగర్‌లో రహదారులు, కాలువల నిర్మాణం అభివృద్ధి పనులకు మేయర్ గొలగాని హరి వెంకట కుమారి శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జివియంసి అధికారులు, కాలనీ అధ్యక్షులు జి.అప్పారావు పాల్గొన్నారు.

గాజువాక : జివిఎంసి 87వ వార్డు తిరుమలనగర్‌లో రూ.20లక్షలు గడపగడపకూ నిధులతో చేపట్టనున్న సిసి రోడ్డు, రూ.10లక్షలతో బ్రిడ్జి పొడిగింపు పనులు, రూ.9.98లక్షలతో పాత వడ్లపూడి అంబేద్కర్ పార్కు వద్ద సిసి డ్రైనేజీ నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఉరుకూటి చందు, వార్డ్ ఇన్‌ఛార్జి కోమటి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు బొడ్డ గోవింద, జిల్లా కార్యదర్శి ప్రగడ వేణుబాబు, వార్డు కార్యదర్శి ముద్దపు దామోదర్, బిసి సెల్ కార్యదర్శి దుగ్గపు దానప్పలు, సిహెచ్‌వి రమణ,ఎన్నేటి రమణ, బొండా గోవిందరాజులు, ప్రగడ శ్రీనివాస్, ఎస్ పాపారావు, ఆడారి శ్రీను, కోమటి రమాదేవి పాల్గొన్నారు.

సీతమ్మధార : జివిఎంసి 24వ వార్డు నక్కవానిపాలెం ప్రాంతాల్లో పరిధిలో రూ.20లక్షల గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో సిసి.రోడ్డు, డ్రైనేజీ పనులకు ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు శంకుస్థాపన చేశారు. శనివారం నక్కవానిపాలెం 60ఫీట్ రోడ్ జంక్షన్ వద్ద స్థానిక కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కెకె రాజు మాట్లాడుతూ గడపగడపలో స్థానిక ప్రజల అభ్యర్థన మేరకు ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో జెసిఎస్ మండల కన్వీనర్ కర్రి మురళీకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

జనసేన జిల్లా కార్యదర్శిగా మజ్జి శ్రీను

మజ్జి శ్రీను

ప్రజాశక్తి -ఆనందపురం: మండలంలోని తర్లువాడ గ్రామానికి చెందిన మజ్జి శ్రీను జనసేన జిల్లా కార్యదర్శిగా ఎంపికయ్యారు. జిల్లా కార్యవర్గంలో మండలం నుండి ఒకరికి మాత్రమే స్థానం కల్పించారు తర్లువాడ పంచాయతీకి చెందిన మాజీ సైనిక ఉద్యోగి మజ్జి శ్రీను, ఆర్మీ నుండి ఉద్యోగ విరమణ తర్వాత జనసేన ఆశయాలకు నచ్చి పవన్‌కల్యాణ్‌పై నమ్మకంతో పార్టీలో చేరి క్రియాశీలంగా పనిచేశారు. ఆయన సేవలకు మెచ్చిన జనసేన అధిష్టానం పార్టీ జిల్లా కార్యదర్శి బాధ్యతలను అప్పగించింది. దీనిపై మజ్జి శ్రీను స్పందిస్తూ తనకు అవకాశం కల్పించిన పవన కల్యాణ్, భీమిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ సందీప్ పంచకర్ల, మండల నాయకులు, పంచాయతీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి, జనసేన బలోపేతానికి, విజయానికి కృషి చేస్తానన్నారు.

వికలాంగులకు ఉపకరణాలు పంపిణీ

ప్రజాశక్తి- అనకాపల్లి

వికలాంగులకు స్థానిక ఎన్టీఆర్ మైదానంలో శనివారం కేంద్ర సామాజిక న్యాయం సాధికారత సహాయ మంత్రి రామస్వామి చేతుల మీదుగా ఉపకరణాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిశువు గర్భంలో ఉన్నప్పుడు తల్లికి సరియైన చికిత్స, పోషక పదార్థాలు అందకపోవడం వల్లనే వికలాంగులు జన్మిస్తున్నారని తెలిపారు. ఇల్లాలు గర్భంతో ఉన్నప్పుడు భర్త ఆమె తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆశ, ఏఎన్ఎం, ప్రభుత్వ డాక్టర్ల పర్యవేక్షణలో ఆసుపత్రిలో ప్రసవం జరిపించాలని సూచించారు. బధిరులకు పూర్తి స్వస్థత చేకూరేందుకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ఆపరేషన్ చేస్తున్నట్లు వెల్లడించారు. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందు చూపుతో సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టినందువల్లనే వారి సహకారంతో ఇంతటి బృహత్ కార్యక్రమం సాధ్యమైందన్నారు. కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి మాట్లాడుతూ ఎంపి డాక్టర్ బి వి సత్యవతి అభ్యర్థన మేరకు భారత ప్రభుత్వ సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ ఏడిఐపి స్కీం కింద జిల్లాలో వికలాంగుల గుర్తింపు శిబిరం నిర్వహించినట్లు చెప్పారు. వైసిపి ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ వికలాంగులకు జాబ్ మేళాను ఏర్పాటు చేస్తామన్నారు. పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బి.వి.సత్యవతి మాట్లాడారు. బధిరులైన చిన్నారి బాలికలు పాటకు అనుగుణంగా చేసిన నృత్యం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ కార్యక్రమంలో విశాఖ నగర మేయర్ హరి వెంకట కుమారి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అసిస్టెంట్ కలెక్టర్ స్మరణ రాజ్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ఎమ్మెల్యేలు పెట్ల ఉమా శంకర్ గణేష్, ఏ అదీప్ రాజ్, ఆర్డిఓ ఎ.చిన్నికృష్ణ, డిఆర్డిఎ పిడి శచీదేవి, ఏపిడి డైజీ, దివ్యాంగ శాఖ ఏడి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు ఉపకరణాలు అందజేస్తున్న కేంద్ర, రాష్ట్ర మంత్రులు తదితరులు

జితేంద్రను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రాష్ట్ర స్థాయి పోటీల్లో జెడ్‌పి హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-సబ్బవరం : విజయవాడలో ఈ నెల 14, 15 తేదీలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీలలో మండలంలోని ఆరిపాక జెడ్‌పి హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపించారు. ఈ పాఠశాల 9వ తరగతి విద్యార్థి పిల్లి జితేంద్ర కళా ఉత్సవ్ పోటీలలో ప్రథమ బహుమతి పొంది జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఎం.ఎన్ మల్లేశ్వరరావు తెలిపారు. జితేంద్ర సాంప్రదాయ వ్యవసాయ పనిముట్లు నమూనాల తయారీలో విశేష ప్రతిభ కనబరిచినందుకు ఈ పురస్కారం లభించిందని తెలిపారు. ఈ పాఠశాలకు చెందిన మరో ముగ్గురు విద్యార్థులు వెన్నెల మీనాక్షి ఏకపాత్రాభినయంలో ద్వితీయ స్థానం, పెతకం శెట్టి గ్రీష్మంత్ ఏకపాత్రాభినయంలో, తతీయ స్థానం లభించగా శరగడం చైత్ర (3డి)లో తృతీయ స్థానం పొందటం జరిగిందన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయిని బి.వి.రామలక్ష్మిని పాఠశాల సిబ్బంది అభినందించారు.

మాట్లాడుతున్న తహశీల్దారు రమేష్‌బాబు

ఓటర్లను చైతన్యం చేయాలి

ప్రజాశక్తి-కె.కోటపాడు

నైతిక విలువలతో కూడిన ఓటింగ్ వైపు పయనించేలా ఓటర్లను చైతన్యపరిచి భాగస్వామ్యులను చేయాలని మండల ప్రత్యేక అధికారిణి నాగలక్ష్మి అన్నారు. శనివారం స్థానిక అయ్యన్న డిగ్రీ కాలేజీలో 'స్వీప్' (ఎస్.వి.ఇ.ఇ.పి.) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. తహసీల్దార్ జె.రమేష్ బాబు మాట్లాడుతూ ఒక్క ఓటు మన భవిష్యత్తుని మారుస్తుందన్నారు. అయ్యన్న విద్యా సంస్థల అధినేత డాక్టరు ఖాశిం మాట్లాడుతూ భవిష్యత్‌ని ఓటుతో నిర్ణయించాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో రీసర్వే డిటి సూరి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) డి.జానకి, ఎన్.ఎస్.ఎస్. డిగ్రీ కాలేజీ ప్రోగ్రాం ఆఫీసర్లు సీమసురు రమణ, సూరిశెట్టి కళ్యాణి, జూనియర్ కాలేజీ ప్రోగ్రాం ఆఫీసర్ గాడి అప్పారావు అధ్యాపకులు పాల్గొన్నారు.

కిసాన్ మేళాను విజయవంతం చేయాలి

వివరాలు వెల్లడిస్తున్న ఆర్ఏఆర్ఎస్ ఏడిఆర్ జగన్నాథరావు

ప్రజాశక్తి-అనకాపల్లి

స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో ఈనెల 19న నిర్వహించే 64వ కిసాన్ మేళాను విజయవంతం చేయాలని పరిశోధన స్థానం పరిశోధన సహసంచాలకులు డాక్టర్ పివికె జగన్నాథరావు కోరారు. ఆర్ఏఆర్ఎస్‌లో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కిసాన్ మేళా సందర్భంగా క్షేత్ర సందర్శన, వ్యవసాయ ప్రదర్శన, వ్యవసాయ క్విజ్, రైతు సదస్సు, గౌరవ అతిథుల ప్రసంగాలు, వ్యవసాయ ప్రచురణల విడుదల, అభ్యుదయ కర్షకులకు, చెక్కెర కర్మాగారాలకు, శాస్త్రవేత్తలకు పురస్కారాలు అందజేయడం జరుగుతుందన్నారు. రైతులతో శాస్త్రవేత్తల చర్చాగోష్టి కార్యక్రమం ఉంటుందన్నారు. ఆర్ఏఆర్ఎస్ స్థాపించి 110 సంవత్సరాలలో సాధించిన ప్రగతి, పరిశోధనలను వివరించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అధ్యక్షతన జరిగే కిసాన్ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ, సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, ఉపముఖ్యమంత్రులు పీడిక రాజన్న దొర, బూడి ముత్యాల నాయుడు, గౌరవ అతిథులుగా కరణం ధర్మశ్రీ, ఏపీ వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎంవివిఎస్ నాగిరెడ్డి, ఏపీ వ్యవసాయ సలహాదారు ఐ.తిరుపాల్రెడ్డి, మేయర్ హరి వెంకట కుమారి, జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, ఎంపీ సత్యవతి, విశిష్ట అతిథిగా ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ గౌరవ ఉపకులపతి డాక్టర్ ఆర్ శారద జయలక్ష్మి దేవి, ప్రత్యేక ఆహ్వానితులుగా కలెక్టర్ రవి పటాన్ శెట్టి హాజరవుతున్నారని తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

ప్రజాశక్తి-దేవరాపల్లి : ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలని మండల విద్యాశాఖ అధికారి పడాల్ దాస్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాల (తెనుగుపూడి)లో శనివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించిపాఠశాలకు మంచి గుర్తింపు తేవాలన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి పడాల్ దాస్, ప్రిన్సిపాల్ కెవిఎల్ఎన్ నరసింహారావులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పూర్వ విద్యార్థులు పాఠశాలకు ఇన్వర్టర్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్. రవీంద్రనాథ్, ఉపాధ్యాయ సిబ్బంది జి.తరుణేశ్వరరావు, ఎం. శ్రీనివాసరావు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఉల్లి శ్రీను, పూర్వ విద్యార్థులు డివి రమణమూర్తి, ఎం. శంకర్, టి. సాగర్, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

బాస్కెట్ బాల్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి-సబ్బవరం

మండల కేంద్రంలో స్థానిక ప్రతిభ విద్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి ఇంటర్ స్కూల్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌లో విశాఖకు చెందిన సెయింట్ ఆలోసియస్ పాఠశాల విద్యార్థులు విజేతగా నిలిచి ప్రథమ బహుమతి పొందినట్లు ప్రిన్సిపాల్ అన్నీ జోసెఫ్ తెలిపారు. ద్వితీయ స్థానంలో ప్రతిభా విద్యాలయం నిలిచిందన్నారు. ప్రథమ స్థానంలో గెలుపొందిన సెయింట్ ఆలోయ్షస్ పాఠశాల విద్యార్థులకు రూ.20 వేలు నగదు బహుమతి, ద్వితీయ బహుమతి గెలిచిన ప్రతిభా విద్యాలయం విద్యార్థులకు రూ.10 వేలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి జి.భూషణరావు, ప్రతిభ విద్యాలయ కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ, ప్రిన్సిపాల్ అన్నీ జోసెఫ్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

విజేతలతో నిర్వాహకులు

ఉద్యోగ విరమణ చేసిన హోంగార్డుకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి- అనకాపల్లి : విశాఖ కైలాసగిరి ఆర్మ్డ్ రిజర్వ్ హెడ్ క్వార్టర్స్ నందు హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన పి.శంకరరావుకు ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు ఒక రోజు డ్యూటీ అలవెన్స్ రూ.3,87,660 చెక్‌ను తన కార్యాలయంలో జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ చేతుల మీదుగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఆర్మ్డ్ రిజర్వ్ హెడ్ క్వార్టర్స్ నందు ప్రశంసాపూర్వకమైన విధులు నిర్వహిస్తూ, పోలీసు శాఖకు మెరుగైన సేవలు అందించాడని శంకరరావు అభినందించారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో పనిచేస్తున్న హోంగార్డు ఎవరైనా విధి నిర్వహణలో మరణించిన, పదవీ విరమణ పొందిన వారికి ఆర్థికంగా ఆదుకునేందుకు అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే ఒక రోజు డ్యూటీ అలవెన్సును ఆర్థిక సహాయంగా అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయ భాస్కర్, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలనధికారి బి.శారద, జూనియర్ అసిస్టెంట్ ఎం.వి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

శంకరరావుకు ఆర్థిక సాయం అందజేస్తున్న ఎస్‌పి మురళీకృష్ణ

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి -కశింకోట : ఆధార్ కార్డు ఉంటే సంక్షేమ పథకాలు అందుతాయని కేంద్ర సహాయ మంత్రి నారాయణస్వామి అన్నారు మండలంలో తాళ్లపాలెం వద్ద విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల కోసం ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. ముందుగా సంక్షేమ పథకాల స్టాల్స్ ను పరిశీలించారు ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బివి సత్యవతి, జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి, జాయింట్ కలెక్టర్ జాహ్నవి, బిజెపి నాయకులు పరమేశ్వరరావు, పొన్నగంటి అప్పారావు, సర్పంచ్ రెల్లి నాగయ్యమ్మ, ఎంపీటీసీ లగిసెట్టి భవాని పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రలో పాల్గొన్న రమణాజీ

ప్రజాశక్తి-చోడవరం : జిల్లాలో యువగళం పాదయాత్ర చేపడుతున్న టిడిపి నేత నారా లోకేష్‌ను జనసేన నియోజకవర్గ నాయకులు, ఉషోదయ విద్యా సంస్థల చైర్మన్ జెర్రిపోతుల రమణాజీ శనివారం కలిసి, పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పన, వ్యవసాయ యోగ్యమైన భూమి ఉన్న నీటి వసతి లేకపోవడంతో వ్యవసాయం లేక జిల్లాలకు వలసలు పోతున్నారని తీరును లోకేష్ దృష్టికి రమణాజీ తీసుకొచ్చారు.

లోకేష్ పాదయాత్రలో నడుస్తున్న జనసేన నేత రమణాజీ

స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేస్తున్న జెడ్‌పిటిసి తదితరులు

విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ

ప్రజాశక్తి - యలమంచిలి : విద్యార్థులు చదువులతో పాటు ఆటల్లో కూడా రాణించాలని స్థానిక జడ్పీటిసి శానాపతి సంధ్యారాణిరాము ఉద్బోధించారు. శనివారం స్థానిక ఏటికొప్పాక ఎంపిపి పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆమె మాట్లాడుతూ మానసిక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడానికి ఆటలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. మధ్యాహ్న భోజన తయారీకి నూతన వంట సామాగ్రి కూడా అందజేశారు. విద్యార్థుల్ని ప్రోత్సహించే దిశగా కార్పొరేట్ స్కూళ్ల మాదిరిగా ఐడి కార్డులు కూడా విద్యార్థులందరికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ మొల్లేటి ప్రసాద్, సీనియర్ నాయకులు శానాపతి రాము, వైసీపీ పార్టీ గ్రామ అధ్యక్షులు కరణం రవి, వీసం బంగారుబాబు, సచివాలయ కన్వీనర్ దిమిలి రమణబాబు, పెదపూడి ఏసు, ఎడ్ల అప్పారావు, వార్డు మెంబరు కళావతి పాల్గొన్నారు.

ఆసుపత్రికి బెడ్స్ వితరణ

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండలంలోని చౌడువాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇన్ పేషెంట్ వార్డు రోగుల కొరకు విశాఖ స్టీల్ ప్లాంట్ బ్రాంచ్‌కి చెందిన కెన్ ఫిన్ 'హెూమ్ లిమిటెడ్ సంస్థ నాలుగు మంచాలను ఉచితంగా అందించింది. ఈ కార్యక్రమంలో స్టీల్ ప్లాంట్ మేనేజర్ పివి రాజశేఖర్, సంస్థ సీనియర్ మేనేజర్ చిరంజీవి, జిల్లా వైద్యాధికారులు డాక్టర్ కిషోర్ కుమార్, చౌడువాడ పిహెచ్సి వైద్యాధికారి వివి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ బోర్డులు ప్రారంభం

ప్రజాశక్తి- పరవాడ : మండలంలోని రావాడ పంచాయితీ పరిధి ధర్మారాయుడుపేట జడ్పీ హైస్కూల్లో ఏడవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందించిన డిజిటల్ బోర్డులను వైసిపి ఎంపిపి బంధం నాగేశ్వరరావు శనివారం ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వం పాఠశాలకు అందించిన వంట సామాగ్రిని వంట చేసే సిబ్బందికి, క్రీడా పరికరాలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు, వైసిపి మండల అధ్యక్షులు కోన రామారావు, స్కూల్ కమిటీ చైర్మన్ గొలగాని బాబురావు స్కూల్ ప్రిన్సిపల్, సిబ్బంది పాల్గొన్నారు.

జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శిగా పావాడ

ప్రజాశక్తి- కశింకోట : జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శిగా పావాడ కామరాజును నియమిస్తూ కేంద్ర కార్యాలయం నుండి శనివారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పరుచూరి భాస్కరరావుకు పావాడ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కార్యదర్శిగా బుగిడి

బుగిడి రామగోవిందరావు

పరవాడ : జనసేన ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా కార్యదర్శిగా పరవాడ మండలం, ఈ బోనంగి గ్రామానికి చెందిన బుగిడి రామ గోవిందరావు నియమితులయ్యారు. పార్టీ అప్పజెప్పిన బాధ్యతను తూచా తప్పకుండా పాటిస్తానని ఈసందర్భంగా ఆయన తెలిపారు. బాధ్యత అప్పజెప్పిన అధినేత పవన్ కళ్యాణ్‌కి, పదవి రావడానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబుకి, నాయకులు మోటురు సన్యాసి నాయుడుకు గోవిందరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

సహాయ కార్యదర్శిగా ఆడారి

ఆడారి శ్రీకాంత్

మునగపాక రూరల్ : జనసేన పార్టీ జిల్లా సహాయ కార్యదర్శిగా మునగపాక గ్రామానికి చెందిన ఆడారి శ్రీకాంత్ నియమితులయ్యారు. తనను నియమించినందుకు ఎలమంచిలి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సుందరపు విజయ్ కుమార్‌కు శ్రీకాంత్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల పెన్ డౌన్

కె.కోటపాడులో ఆందోళన చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - కె.కోటపాడు
సమగ్ర శిక్ష రాష్ట్ర ఉద్యోగ సంఘం పిలుపు మేరకు స్థానిక సమగ్ర శిక్ష ఉద్యోగులు శనివారం నుండి మండల రిసోర్స్ కార్యాలయం ఆవరణలో పెన్ డౌన్ నిర్వహించారు. సంఘం నాయకులు జి శ్రీనివాసరావు, ఎస్ సింహాచలం బి నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్టు ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న పది విభాగాల ఉద్యోగులందరూ డిసెంబర్ 16 నుండి 20వ తేదీ వరకు పెన్డౌన్ కార్యక్రమములో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు ఎం భవానీ దేవి, సత్య దేవి, సతీష్, శివాని, అబ్దుల్ ఖాదర్, సత్యారావు, నాగేశ్వరరావు, రమణ, ప్రకాష్ దేవి పాల్గొన్నారు.

దేవరాపల్లి : సమగ్ర శిక్ష అన్ని విభాగాల ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని మండల విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న వివిధ విభాగాల ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (జేఏసీ) పిలుపు మేరకు దేవరాపల్లి మండలంలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు శనివారం విద్యాశాఖ కార్యాలయం వద్ద ప్లే కార్డులు ప్రదర్శించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు నెలలగా జీతాలు లేక కుటుంబ పోషణ ఇబ్బందికరంగా మారిందని, తక్షణమే జీతాలు చెల్లించాలని కోరారు. 19వ తేదీ వరకు ప్రభుత్వం స్పందించకపోతే డిసెంబరు 20 నుండి నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.స్వాతి ప్రియ, సిహెచ్.రమేష్ ఎం.శ్రీను, పి.గంగాధర్ రావు, వి.వి.రమణ, కె .మాధవి, ఉపేంద్ర, వై.సాగర్, టి .మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గొలుగొండ:మండల విద్యాశాఖలో పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు శనివారం పెన్ డౌన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద ప్లకార్డులు పట్టుకొని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం స్పందించక పోతే ఈ నెల 20 నుంచి సమ్మె చేస్తామన్నారు.

రోలుగుంట:తమను తక్షణమే రెగ్యులర్ చేయాలని మండల సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు శనివారం పెన్ డౌన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2014 జూన్ నాటికి సమగ్ర శిక్షా సొసైటీలో పని చేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. 19 వరకు స్పందించకపోతే 20 నుంచి నిరవధిక సమ్మె చేపడతామని వారు తెలిపారు.

రావికమతం:మండల రిసోర్సు కార్యాలయం వద్ద మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు శ్యామసుందర్రావు, సత్యనారాయణ, రామారావు, పెంటయ్య , తదితరులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీల మేరకు పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు పద్ధతిలో విద్యాశాఖలో తమ జీవితాన్ని పూర్తిగా అంకితం చేయడం జరిగిందన్నారు.

నర్సీపట్నం టౌన్ :స్థానిక ఎంఈఓ కార్యాలయం వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగుల్లు ప్లకార్డులతో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అడిగర్ల వరహాలనాయుడు, ఉద్యోగులు భవానీ, రామలక్ష్మి, వాసు, ఈశ్వర్, దారలక్ష్మి, రాజేశ్వరి, సర్వలక్ష్మి పాల్గొన్నారు.

భీమునిపట్నం : తమ డిమాండ్ల సాధనకు సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జెఎసి పిలుపు మేరకు శనివారం స్థానిక ఎంఆర్‌సి కార్యాలయంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పెన్ డౌన్ నిర్వహించారు. కార్యక్రమంలో సిఆర్‌పిలు వంశీధర్, దయాళ్, త్రినాధ్, కంప్యూటర్ ఆపరేటర్ పి రామ భద్రరాజు, ఆఫీస్ సభార్డినేట్ టి నరసింగరావు పాల్గొన్నారు

ఆనందపురం: నాలుగు నెలల వేతన బకాయి చెల్లింపు, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండలంలోని 22మంది సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు శనివారం విధులను బహిష్కరించి, పెన్ డౌన్ నిరసన చేపట్టారు. తక్షణమే ప్రభుత్వం స్పందించకుంటే ఈ నెల 20నుంచి నిరవధిక సమ్మెకు వెళతామని హెచ్చరించారు. అనంతరం ఎంఇఒ గంగరాజుకు వినతిపత్రం అందజేశారు. సిఆర్‌పిలు శివాజీ, పాలవలస వెంకటరావు, పద్మ, కృష్ణ, బి శంకర్ పాల్గొన్నారు

రావికమతంలో ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

పద్మనాభం : తమ సమస్యలను తక్షణం పరిష్కరించకుంటే ఈనెల 20 నుంచి సమ్మె చేస్తామని సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు స్పష్టం చేశారు. పెన్‌డౌన్ నిరసన చేపడుతున్న వారంతా ఈ మేరకు ఎంఇఒ బాబూలాల్‌కు వినతిపత్రం అందజేశారు.

ఫ్యాప్టో మద్దతు కోరిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

గాజువాక : తమ సమస్యల పరిష్కారానికి పెన్‌డౌన్ నిరసన చేపట్టిన సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు శనివారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో యుటిఎఫ్, ఎపిటిఎఫ్, పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘాల ఫ్యాప్టో నాయకులను కలిసి తమకు మద్దతు కోరారు. యూనియన్ కోఆర్డినేటర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ,విపక్ష నేతగా సిఎం జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేకుంటే ఈనెల 16నుంచి 20 వరకు పెన్‌డౌన్ నిరసన చేపట్టి, 20తర్వాత నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆందోళనకు ఫ్యాప్టో మండల నాయకులు సబ్బారపు నూకరాజు శ్రీనివాస్, గణపతి, ప్రసాద్, అప్పారావు, అబ్దుల్ హూక్ పూర్తి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఎ సిబ్బంది బుజ్జి, యాస్మిన్, సత్యనారాయణ, సంతోష్ కుమార్, దేవరాజు, రాధాకుమారి, శిరీష, సుస్మిత పద్మ పాల్గొన్నారు.

ఫ్యాప్టో నేతలను మద్దతు కోరుతున్న ఉద్యోగులు

మత్స్యకారుల సమస్యలపై లోకేష్‌కు బహిరంగ లేఖ

ప్రజాశక్తి - పరవాడ : ఫార్మాసిటీలో మత్స్యకారులకు ఉపాధి కల్పించాలని, ఫార్మసిటీ కాలుష్యం బారి నుండి మత్స్య సంపదను కాపాడాలని ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు యువగళం కార్యక్రమానికి వచ్చేస్తున్న నారా లోకేష్‌కి బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖను శనివారం పత్రికలకు విడుదల చేశారు. పరవాడ మండలంలోని ముత్యాలంపాలెం, దిబ్బపాలెం, జాలారిపేట, సమ్మింగిపాలెం తదితర మత్స్యకార గ్రామాల్లో సుమారు 10 వేలు మంది మత్స్యకారులు నివసిస్తున్నారని, వీరంతా చేపల వేటపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. రాంకీ యాజమాన్యం ఫార్మాసిటీ వ్యర్థ జలాలను పైపులైన్ల ద్వారా సముద్రంలోకి విడిచిపెడుతుందని, దీంతో సముద్ర జలాలు కలుషితమై మత్స్య సంపద నశించిపోతుందని పేర్కొన్నారు. దీంతో మత్స్యకారులకు వేట సాగక, పూటగడవక, పస్తులు ఉండవలసి పరిస్థితి దాపరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కొరకు ఇతర గ్రామాలకు వలసలు వెళ్ళిపోతున్నారన్నారు. గ్రామానికి చెందిన 500 మంది మత్స్యకారులకు ఫార్మాసిటీలో ఉద్యోగాలు ఇస్తామని రాతపూర్వకంగా 2012లో ఒప్పందం చేశారని, నేటికీ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారులకు రావలసిన ఉద్యోగాలు ఫ్యాక్టరీ ఇప్పించడానికి కృషి చేయాలని కోరారు.

లేఖ చూపుతున్న సర్పంచ్ సుజాత, ఆమె భర్త ముత్యాలు

యువగళం ముగింపు సభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : ఈనెల 20వ తేదీన జరుగు యువగలం ముగింపు సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు పిలుపునిచ్చారు. శనివారం బుచ్చయ్యపేటలో మండలం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగరం జిల్లా భోగాపురం సమీపంలో గల పోలిపల్లిలో జరుగు యువగలం ముగింపు సభలో మండలంలోని ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గం ఇన్చార్జి బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనూరు మల్లు నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు గోకవాడ కోటేశ్వరరావు, కోరుకొండ రవికుమార్, సాయం శేషు పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

18న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవం

ప్రజాశక్తి- సబ్బవరం : మండలంలోని అంతకాపల్లి పంచాయితీ శివారు లగుడువారి ఇండ్లు దగ్గర స్వయంభూ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 18వ తేదీ సోమవారం షష్టి పూజ మహోత్సవాలు జరుగుతాయని ఆలయ కమిటీ చైర్మన్ వెన్నెల సత్యనారాయణ, కమిటీ నిర్వాహకులు శనివారం తెలిపారు. సోమవారం ఉదయం 5 గంటల నుండి స్వామివారికి ధూప, దీప, నైవేద్యాలతో ప్రత్యేక పూజలు, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఆరోజు మధ్యాహ్నం 12 గంటలకి భారీ అన్న సమారాధన ఉంటుందన్నారు.

ధనుర్మాస ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి దేవుని గుమ్మం శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాల గోడ, కరపత్రికలను శనివారం మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆవిష్కరించారు. వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 17 నుంచి జనవరి 14 వరకు ఈ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు దేవస్థాన చైర్మన్ సకల రాజ్యలక్ష్మి గోవిందరావు, ఈవో టి.రాజసులోచన పేర్కొన్నారు. ఆలయంలో నెలరోజుల పాటు పలు ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు సుంకరి వెంకటేశ్వరరావు, సూరిశెట్టి చిన సన్యాసిరావు, పుప్పిన పైడిరాజు, శ్రీధరాల కోమలి, రాజాన లక్ష్మి, బెళ్ళన అనురాధ, పులకండమ్ గిరిబాబు, అధికారులు పాల్గొన్నారు.

వడ్డాది : జిల్లాలో ప్రసిద్ధి చెందిన వడ్డాది గిరిజబ గిరిపై కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 17 నుండి జనవరి 14 వరకు ధనుర్మాస పూజలు నిర్వహిస్తున్నట్లు అర్చకులు అంగర శ్రీకాంత్ ఆచార్యులు తెలిపారు. ఈనెల 17వ తేదీ ఉదయం నాలుగు గంటలకు నెలగంట ప్రారంభమై 23న శనివారం ముక్కోటి ఏకాదశి వేడుకలు భక్తులకు ఉత్తర ద్వారా దర్శనం గిరి ప్రదర్శన నిర్వహిస్తామని, వచ్చే నెల 14న భోగి రోజు స్వామివారి సన్నిధిలో గోదా కళ్యాణం నెరవేస్తున్నామని తెలిపారు.

సామాజిక అంశాలపై అష్టావధానం

ప్రజాశక్తి-చోడవరం : మండలంలోని లక్ష్మీపురం ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా సామాజిక అంశాలపై విద్యార్థినులు అష్టావధానం నిర్వహించి విద్యార్థులను మెప్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఏవి జగన్నాథరావు మాట్లాడుతూ సామాజిక అంశాలు, తెలుగు భాష ప్రావీణ్యత విలువలను తెలుసుకునేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు.

ఐదో రోజుకు అంగన్వాడీల సమ్మె

-పలు చోట్ల భారీ ర్యాలీలు, వంటవార్పు

మాడుగులలో వంటా వార్పు చేపడుతున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి- విలేకర్ల యంత్రాంగం

సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీల సమ్మె శనివారం ఐదో రోజుకు చేరింది. విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని పలు కేంద్రాల్లో నిరసన చేపట్టారు. పలు చోట్ల ర్యాలీలు, వంటావార్పు కార్యక్రమాలు చేపట్టారు.

రావికమతం:సమస్యలపై చేపట్టిన అంగన్వాడీల సమ్మె ఐదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ కార్యదర్శి సత్యవేణి మాట్లాడుతూ, తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కారం అయ్యేంత వరకు సమ్మెను విరమించే ప్రసక్తే లేదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షులు బి.వరలక్ష్మి, పలువురు అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్: ఎమ్మెల్సీ కామ్రేడ్ సాబ్జి స్ఫూర్తితో సమ్మెను ఉధృతం చేస్తామని ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నాగేశు అన్నారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె ఐదో రోజు శనివారం కొనసాగింది. ఈ సందర్భంగా సాబ్జి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా నాగేశు మాట్లాడుతూ సాబ్జి ఎమ్మెల్సీ అయినప్పటికీ అంగన్వాడీల ఉద్యమానికి అండగా నిలిచారన్నారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కె.త్రిమూర్తులరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలపై అనేక పోరాటాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, ఏపి బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్క్స్ ఫెడరేషన్(సిఐటియు) కె.రామకృష్ణ, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు ఎల్.గౌరి, కెవి.సూర్యప్రభ, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిరంజీవి, నర్సీపట్నం కన్వీనర్ ఈశ్వరరావు, ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాపిరెడ్డి నారాయణమూర్తి, అంగన్వాడీలు పాల్గొన్నారు.

నక్కపల్లి:సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీలు, ఆయాలు భారీ ర్యాలీ చేపట్టారు. రహదారి గుండా ర్యాలీ చేపట్టి స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు.తహసిల్దార్ కార్యాలయం వద్ద బైఠాయించి తమ సమస్యలు పరిష్కరించాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం.దుర్గారాణి, యూనియన్ నాయకులు బి.సుబ్బలక్ష్మి, రమణమ్మ, సీత, నూకరత్నం, సత్య వేణి ,కవిత, లక్ష్మి రాజ్యం, లక్ష్మి పాల్గొన్నారు .

సమ్మెకు మద్దతు తెలిపిన అనిత

అంగన్వాడీల నిరవధిక సమ్మెకు టిడిపి రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత మద్దతు తెలిపారు .ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ... అంగన్వాడీలకు గ్రాట్యూటి ఇవ్వాలని, గత ఆరు నెలల నుండి పెండింగ్లో పెట్టిన సెంటర్ అద్దెలు, టిఏ బిల్లులు తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వాడీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, బీమా అమలు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించి, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు నాయకులు, కార్యకర్తలు పాల్గొని సంఘీభావం తెలిపారు.

గొలుగొండ:స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీల సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నాగేశు మాట్లాడుతూ.. పిడిఎఫ్ ఎమ్మెల్సీ సాబ్జీ స్ఫూర్తితో అంగన్వాడీలు సమ్మెను ఉధృతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. భ్రమరాంబ, పద్మ, సత్య తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు సిపిఐ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు మాట్లాడుతూ, ఎన్నికల ముందు సిఎం జగన్ అంగన్వాడి ఉద్యోగస్తులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

మాడుగుల: ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ చేస్తున్న సమ్మెలో భాగంగా వంటావార్పు చేపట్టారు. మాడుగుల బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన నిరసనలో మాడుగుల నియోజకవర్గ జనసేన సమన్వయకర్త రాయప్పరెడ్డి కృష్ణ, తెలుగుదేశం ఇంచార్జ్ పివిజి కుమార్, పైలా ప్రసాద్‌రావు పాల్గొని సంఘీభావం తెలిపారు.కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని అంగన్వాడి యూనియన్ నాయకులు బేత భాగ్యలక్ష్మి, మేడపు రెడ్డి జానకి కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఇరట నరసింహమూర్తి, రొంగలి దేవుడు నాయుడు, మాడుగుల జనసేన నాయకుడు రొబ్బ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కశింకోట:తమ సమస్యలపై అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 5వ రోజుకు చేరింది. కశింకోటలో అంగన్వాడి కార్యకర్తలు చేపట్టిన ధర్నా శిబిరాన్ని శనివారం సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరరావు సందర్శించి సంఘీభావం తెలిపారు. వీరి ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కోటేశ్వరరావు, న్యాయవాది శ్రీనివాసరావు, కత్తిరి శ్రీధర్, కౌలు రైతు సంఘం జిల్లా కోశాధికారి తెలియ్యి బాబు మద్దతు తెలియజేశారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి శ్రీనివాసరావు, ఐద్వా జిల్లా నాయకురాలు డిడి వరలక్ష్మి, యూనియన్ నాయకులు తనుజ, వరలక్ష్మి, కాసులమ్మ పాల్గొన్నారు.

మునగపాక రూరల్ : మండల కేంద్రం మునగపాకలో అంగన్వాడీలు చేపట్టిన ఆందోళన 5వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా పిడిఎఫ్ ఎమ్మెల్సీ సాబ్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో అంగన్వాడీ యూనియన్ నాయకులు కె రామలక్ష్మి, కెఎంఎస్.జయలక్ష్మి, అంజలి, తులసి, హేమ, సరస్వతి, ఉమా, మంగ, సిఐటియు నాయకులు వివి శ్రీనివాసరావు, ఎస్ బ్రహ్మాజీ, రైతు సంఘం నాయకులు ఆళ్ల మహేశ్వరరావు పాల్గొన్నారు.

పెందుర్తిలో చేపడుతున్న సమ్మె

కె.కోటపాడు : ఐదు రోజులుగా ఆందోళన చేస్తున్న అంగన్వాడీలు శనివారం స్థానిక మూడు రోడ్ల కూడలిలో మానవహారం నిర్వహించారు. ఏపి రైతు సంఘం జిల్లా కోశాధికారి జి నాయిని బాబు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి వెంకన్న సంఘీభావం తెలిపారు. అంగన్వాడీల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు డి కుమారి ఆధ్వర్యంలో ఎమ్మార్వో, ఎంపీడీవోలకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల కన్వీనర్ ఎర్ర దేవుడు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

భీమునిపట్నం : అంగన్వాడీల సమ్మెలో భాగంగా శనివార స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. అంగన్వాడీల యూనియన్ భీమిలి ప్రాజెక్ట్ గౌరవాధ్యక్షులు కె వెంకటలక్ష్మి, అధ్యక్షులు కె లక్ష్మి, కోశాధికారి పి లక్ష్మి, నాయకులు శ్రీ గౌరి, శాంతకుమారి, సిఐటియు భీమిలి జోన్ అధ్యక్ష కార్యదర్శులు ఆర్‌ఎస్‌ఎన్.మూర్తి, రవ్వ నరసింగరావు పాల్గొన్నారు. ముందుగా జివిఎంసి జోనల్ కార్యాలయం నుంచి ఆర్‌డిఒ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఆర్‌డిఒ భాస్కరరెడ్డి,జెడ్‌సి బి.రాములుకు వినతిపత్రం అందించారు.

విశాఖ కలెక్టరేట్ : జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నల్ల రిబ్బన్లు కళ్లకు కట్టుకుని అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. వారినుద్దేశించి సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అంగన్‌వాడీలపై నిర్బంధం ప్రయోగించడం ద్వారా ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.జగన్, ఎం.సుబ్బారావు, పి.వెంకటరావు, కెవిపి.చంద్రమౌళితో పాటు ఐఎఫ్‌టియు నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, హెచ్‌ఎంఎస్ నాయకులు డి.అప్పారావు, ఎఐసిటియు నాయకులు శంకరరావు, పిఒడబ్ల్యు నాయకులు లక్ష్మి, మహిళా సమాఖ్య నాయకులు ఎండి బేగం, ఐద్వా నాయకులు డాక్టర్ జి.ప్రియాంకలు మాట్లాడారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వై.తులసి, నాయకులు వెంకటలక్ష్మి, నాగేశ్వరి, నూకరత్నం, కృప, శ్యామలాదేవి, నర్సయమ్మ, దేవి, కుమారి, ఇందిర, ఈశ్వరమ్మ పాల్గొన్నారు. తొలుత పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతికి సంతాపం తెలియజేస్తూ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘాల మద్దతు

ఉక్కునగరం : డిమాండ్ల సాధనకు ఆశాలు, అంగన్వాడీల ఆందోళనకు స్టీల్‌ప్లాంట్ అఖిలపక్ష కార్మిక సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. శనివారం ఏఐటియుసి కార్యాలయంలో నిర్వహించిన స్టీల్ ప్లాంట్ అఖిలపక్ష కార్మిక సంఘాల సమావేశంలో స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు. రామస్వామి మాట్లాడుతూ ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు డి ఆదినారాయణ కేఎస్ఎన్ రావు వైటి దాస్ నీరుకొండ రామచంద్రరావు, చిత్రాడ సన్యాసిరావు, రామ్మోహన్ కుమార్, కారు రమణ, బొడ్డు పైడిరాజు, వై మస్తానప్ప, గణపతి రెడ్డి, సత్య రావు,శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పెందుర్తి : అంగన్వాడీల సమ్మెకు పెందుర్తిలో సిపిఐ, జనసేన నాయకులు సంఘీభావం తెలిపారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి చంద్రశేఖర్,.జనసేన నేత లక్ష్మీ గోవింద్ మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకుంటే వైసిపి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించకతప్పదని హెచ్చరించారు. అంగన్వాడీల యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బృందావతి, భవాని, దేవి పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులకు షాక్

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: స్థానిక తహ్వావారి వీధిలో అంగన్వాడి సెంటర్ తాళాలు తెరవ డానికి వెళ్లిన సచివాలయం ఉద్యోగస్తులకు ఇంటి ఓనర్ షాక్ ఇచ్చారు. గత నాలుగు రోజులుగా అంగన్వాడీ సిబ్బంది నిరసన చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం సచివాలయ సిబ్బంది, వీఆర్వో, మహిళా పోలీస్‌లు అంగన్వాడీ సెంటర్ తాళం తెరిచే ప్రయత్నం చేయడంతో అద్దె బకాయి చెల్లించందే తాళాలు పగల కొట్టడానికి వీలు లేదని ఇంటి యజమాని అడ్డుకున్నారు. ఆరు నెలల అద్దె 24000 రూ. కరెంటు బకాయి 15000 కడితే కానీ తాళాలు తీయడానికి కుదరదని అడ్డగించడంతో సిబ్బంది కంగు తిన్నారు. చేసేది లేక వెను తిరిగారు.

-కేంద్రం తాళాలు తెరిచేందుకు ప్రయత్నం

-అద్దె కట్టాలని యజమాని అడ్డగింత

అధికారులతో మాట్లాడుతున్న యజమాని

పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గణేష్

సిసి రోడ్ల పనులు ప్రారంభం

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:మున్సిపాలిటీ పెద బొడ్డేపల్లిలోని 10, 11, 12, 13 వార్డుల్లో సిసి రోడ్ల నిర్మాణ పనులను నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రూ.కోటి 60 లక్షలతో నాలుగు వార్డుల్లో 34 పనులకు శంకుస్థాపనలు చేయడం జరిగిందన్నారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో మౌలిక సదుపాయాలకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, జగనన్న సచివాలయ కన్వీనర్ తమరాన శ్రీను, వైసిపి కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

పశువుల మాంసం వ్యాన్ స్వాధీనం చేసుకున్న పోలీసులు

పశువుల మాంసం స్వాధీనం

ప్రజాశక్తి-పాయకరావుపేట:మండలంలోని జాతీయ రహదారి పిఎల్ పురం జంక్షన్ వద్ద వాహనాల తనిఖీలో భాగంగా శనివారం వ్యానులో తరలిస్తున్న పశువుల మాంసాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఐసర్ వ్యాన్‌లో వెనక ఉన్న పరదా తొలగించగా పశువుల మాంసం ఉందని ఎస్ఐ జోగారావు స్థానిక విలేకరులకు తెలిపారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన వ్యానులో 13 టన్నుల 80 కేజీల పశు మాంసం గుర్తించి, కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

జనసేన విశాఖ రూరల్ జిల్లా కమిటీ ఎన్నిక

ఉపాధ్యక్షులుగా పూడి చక్రవర్తి

కార్యదర్శిగా పంచాడ హరినాథ్

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:జనసేన పార్టీ నిర్మాణంలో భాగంగా విశాఖ జిల్లా రూరల్ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు అధ్యక్షతన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం రూరల్ కమిటీ ప్రకటించారు. ఈ కమిటీలో నర్సీపట్నం నియోజకవర్గం నుండి నలుగురికి స్థానం కల్పించారు. విశాఖ రూరల్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఊడి కళ్యాణ్ చక్రవర్తి, కార్యదర్శిగా పంచాడ హరినాథ్, సంయుక్త కార్యదర్శులుగా అల్లాడ సురేష్, నమ్మి రమణరాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా చక్రవర్తి మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లా కమిటీలో నర్సీపట్నం నియోజకవర్గానికి తగిన ప్రాధాన్యత ఇచ్చినందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్, రూరల్ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబుకి, నాదెండ్ల మనోహర్‌కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

పూడి చక్రవర్తి

హరినాథ్

పర్యాటక ప్రాంతాలు కిటకిట

ప్రజాశక్తి -అనంతగిరి:ప్రముఖ పర్యాటక కేంద్రం బొర్రా కటిక, తాడిగుడ, చిటంపాడు జలపాతాలు, డముకు, సుంకరమెట్ట కాఫీ ప్లాంటేషన్‌ను పర్యాటకులు తిలకించారు. అక్కడి అందాలను తిలకిస్తూ కుటుంబ సమేతంగా గడిపారు. వేలాది మంది పర్యాటకులు సందర్శించడంతో కిటకిటలాడాయి. అనంతగిరి, అరకు ఘాట్ రోడ్డు వాహనాలతో కిటకట లాడాయి. పలు ప్రాంతాల నుంచి అధికంగా తరలి రావడంతో ఆయా ప్రాంతాలు రద్దీగా దర్శనమిచ్చాయి.

మాట్లాడుతున్న ఎంపిపి

తుపాను పంట నష్టపరిహారం నమోదులో అలసత్వం

- మండల సమావేశంలో ప్రజాప్రతినిధుల ఆగ్రహం

ప్రజాశక్తి-రావికమతం:మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పైల రాజు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు విధిగా హాజరు కావలసి ఉన్నప్పటికీ ఆ దిశగా పూర్తిస్థాయిలో రాకపోవడం పట్ల కొత్తకోట ఎంపిటిసి పూడి దేవా, గుడ్డిప సర్పంచ్ గణేష్, గంపవానిపాలెం సర్పంచ్ రామకృష్ణ పలువురు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మిచౌంగ్ తుఫానుకు నష్టపోయిన రైతులందరికీ నష్ట పరిహారం చెల్లించే దిశగా మండల వ్యవసాయ శాఖ అధికారి, కమిటీ సభ్యులు చర్యలు చేపట్టకపోవడంపై సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. వరి పంట రైతులను నేటికీ గుర్తించక పోవడం బాధాకరమన్నారు. గ్రామస్థాయిలో వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి, ఆర్ బి కే ఇంచార్జ్‌తో కూడిన కమిటీ వేయడం జరిగిందని, వారు తుపాను నష్టాన్ని గుర్తించి ప్రభుత్వానికి నివేదించవలసి ఉన్నప్పటికీ ఆ దిశగా చేయలేదని కవగుంట సర్పంచ్ దాసరి సూర్య కుమారి, గుడ్డిప సర్పంచ్ గణేషు, గంపవానిపాలెం సర్పంచ్ రామకృష్ణ తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పొన్నవోలు పంచాయతీలో విద్యుత్ వైర్లు చేతులకు అందే విధంగా ఉన్నాయని విద్యుత్ శాఖ ఏఈనకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఎవరో ఒకరికి ఏదో ఒక ప్రమాదం ముంచుకు వచ్చేవరకు పనిచేయరా అంటూ విద్యుత్ శాఖ అధికారులను ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో వెంకన్నబాబు, తహశీల్ధార్ మహేశ్వరరావు, వైస్ ఎంపీపీ రమణ భవాని ప్రసాదు పలువురు పాల్గొన్నారు.

పథకాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-గొలుగొండ: కేంద్రం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ డేవిడ్‌రాజు కోరారు. శనివారం మండలంలోని రావణాపల్లి గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అందరికి అవగాహన ఉండాలని, అర్హులైన వారు ఈ పథకాలను పొందాలని సూచించారు. కేంద్రం అందిస్తున్న వివిధ పథకాలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కొల్లు సత్యనారాయణ, చోద్యం సొసైటీ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు, చీడిగుమ్మల పిహెచ్‌సి డాక్టర్ మధుసూధన్, కొమిర సర్పంచ్ అల్లు రాజుబాబు, సెక్రటరీ అప్పారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ

కొత్తకోట మెయిన్ రోడ్డులో

నిర్మాణాలు స్వచ్ఛందంగా తొలగించాలి

ప్రజాశక్తి-కొత్తకోట:కొత్తకోట మెయిన్ రోడ్డులో నిర్మాణాలను సోమవారం లోపు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని పంచాచతీ కార్యదర్శి కె.కృష్ణమోహన్ ఓ ప్రకటన లో తెలిపారు. గ్రామం లో గత కొన్నాళ్ళుగా రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు ఆర్అండ్‌బి, రెవెన్యూ, పంచాయతీ శాఖల ఆధ్వర్యంలో సర్వే చేసి మార్కింగ్ చేసిన విషయం తెలిసిందేనన్నారు. ఈ విషయాన్ని చిరు వ్యాపారులు, దుకాణదారులుకు కూడా పలు మార్లు చెప్పామన్నారు. ఈ రెండు రోజులలో స్వచ్ఛందంగా తొలగించకుంటే రెవెన్యూ, ఆర్అండ్‌బి, పంచాయతీ అధికారులు తొలగింపు చర్యలు చేపడతారని పేర్కొన్నారు. ఏ నష్టం వాటిల్లినా పంచాయతీకి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు.

ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి

ప్రజాశక్తి- కలెక్టరేట్:జీవితాన్ని భగవంతుడు ప్రసాదిస్తే,ఆ జీవికి ప్రమాదం ఏర్పడినప్పుడు రక్తం ఇచ్చి బ్రతికిచ్చేవారు కూడా దైవ సమానులే నని జిల్లా సహకార శాఖ అధికారి టి.ప్రవీణ అన్నారు. ఇండియన్ నేవీ సివిల్ ఎంప్లాయిస్ కోపరేటివ్ సొసైటీ వ్యవస్థాపక దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని శనివారం మహారాణి పేట లోని రెడ్ క్రాస్ సొసైటి బ్లడ్ బ్యాంక్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, సభ్యులకు అవసరమైన ఆర్థిక అవసరాలను తీర్చడంతో పాటు సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న సొసైటీ సభ్యులను,పాలకవర్గాన్ని అభినందించారు.దీనిని స్ఫూర్తిగా తీసుకుని ఇతర సొసైటీలలో కూడా ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు.రక్తదాన శిబిరంలో పాల్గొన్న తూర్పు నౌకాదళ ఉద్యోగులు, కార్మికులను అభినందించారు. రక్తము తోటి మనిషి మాత్రమే ఇవ్వగలరని, ఇది కొనే సరుకు కాదని, ప్రతి ఒక్కరూ రక్త దానం చేసి,రక్తము అవసరమైన ప్రతి మనిషిని ఆదుకోవాలని రక్తదాన విశిష్టత గురించి విశిష్ట అతిథిగా హాజరైన మేజర్ వైదేహి దవులూరి, డిప్యూటి ప్రిన్సిపల్ మెడికల్ ఆఫీసర్,నేవల్ డాక్ యార్డ్ అన్నారు. దేశంలో రక్త నిల్వలు కొరత ఉందని,ప్రజలలో రక్తదానం మీద అవగాహన కార్యక్రమాలు చేపట్టడం ద్వారా దాతలను విరివిగా ప్రోత్సహించాలని రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ వై. శివనాగేంద్ర రెడ్డి విజ్ఞప్తి చేశారు.రక్తదాన శిబిరంలో 150 మంది రక్తదానం చేశారు.ఈ కార్యక్రమములో మరో అతిథిగా డిఫెన్స్ కోఆర్డినేషన్ కమిటీ నాయకులు రెడ్డి వెంకటరావు, పర్యవేక్షక మండలి సభ్యులు, విశాఖ ఉద్యోగ సహకార సంఘాల కన్వీనర్, సొసైటీ అధ్యక్షులు కెవివివిఎస్ డి.కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఎం.మంజు, కార్యదర్శి వై.ఎ రాజేష్, సహాయ కార్యదర్శి టి.విజయ్, కోశాధికారి వి.గణేష్,వై.శివాజి,సొసైటి పాలకవర్గ సభ్యులు, ప్రతినిధులు,ఎన్ సిఇ యూనియన్ నాయకులు, వర్క్స్ కమిటీ నాయకులు ఐఎన్ సిఇ కోపరేటివ్ సొసైటి కార్యదర్శి యడ్ల అంజని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న దాతలు

విద్యార్థుల భద్రతా ప్రమాణాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిందే

-రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

ప్రజాశక్తి- కలెక్టరేట్:రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో భద్రతా ప్రమాణాలకు ప్రాధాన్యత నివ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు మేరకు విశాఖ జిల్లా విద్యా శాఖ నేతత్వంలో వివిధ యాజమాన్యాల పాఠశాలల ప్రిన్సిపాల్స్,ఉపాధ్యాయులకు "జిల్లా పాఠశాలల్లో విద్యార్థులకు చేపట్టాల్సిన వివిధ భద్రతా ప్రమాణాలు,సైబర్ సెక్యూరిటీ అంశాలు" పై జిల్లా స్థాయి ఒక రోజు వర్క్ షాప్ శనివారం జెడ్.పి.సమావేశ మందిరంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విద్యాశాఖాధికారి సునీత(గాజువాక) అధ్యక్షత వహించారు.కార్యక్రమంలోముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల భద్రతా ప్రమాణాలు పాటించేందుకు ఉపాధ్యాయులు,స్కూల్ యాజమాన్యాలు కీలక పాత్ర పోషించాలని అన్నారు,త్రాగే మంచి నీరు మొదలుకొని మరుగు దొడ్లు,పిల్లలపై లైంగిక వేధింపులు,దాడులపై అందే ప్రతీ ఫిర్యాదును సమయస్ఫూర్తితో స్వీకరించి వారిలో అభద్రతాభావం నెలకొల్పకుండా చూడాల్సిన గురుతర బాధ్యతలపై ఉదాహరణలతో వివరించారు,అలాగే విద్యార్థులు ప్రయాణించే స్కూల్ బస్ డ్రైవర్లు,కండక్టర్లు ,స్పృసిస్తున్నట్టు ఫిర్యాదులొస్తే వాటిని స్వీకరించేందుకు ప్రత్యేక ఫిర్యాదుల పెట్టెలను ఏర్పాటు చేయాలని సూచించారు,జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలతో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు సారథ్యంలో రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో సైబర్ సెక్యూరిటీ,ఫస్ట్ ఎయిడ్ బాక్సులు ఏర్పాటు,వివిధ ప్రమాణాలుతో కూడిన అగ్నిమాపక నిరోధకాలు ఏర్పాటు,స్కూల్ బస్ డ్రైవర్లు,కండక్టర్లు,వాచ్ మెన్లు,నాన్ టీచింగ్ సిబ్బందికి వివిధ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని అన్ని జిల్లాల విద్యాశాఖాధికారులుకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని అన్నారు.

ఎస్సీఈఆర్టి కో ఆర్డినేటర్ సోమశేఖర్ మాట్లాడుతూ జాతీయ,రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ల ఆదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల సంక్షేమం,భద్రతా ప్రమాణాల్లో భాగంగా వివిధ రకాల అవగాహన సదస్సులు, సమావేశాలు,సమీక్షలు నిర్వహిస్తూ వారిలో భద్రతా భావాన్ని నింపుతున్నట్టు తెలిపారు. అనంతరం భీమిలి డైట్ కళాశాల సీనియర్ లెక్చరర్ రవి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా బాలల రక్షణ,భద్రతా ప్రమాణాలు పెంపు,సైబర్ సెక్యూరిటీ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ప్రతినిధి నిహారిక తదితర 200 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాబోయ్ తాడిపెద్దు

-భయాందోళనలో పాదచారులు

ప్రజాశక్తి -కోటవురట్ల:జల్లూరువాసులు... జల్లూరు తాడిపెద్దు కనిపిస్తే చాలు బాబోయ్ తాడిపెద్దు అంటూ జల్లూరు వాసులతోపాటు ప్రయాణికులు తీవ్ర ఆందోళన చేస్తున్నారు. దాని వాడైన కొమ్ములు చూస్తే ఎవరైనా భయభ్రాంతులను చదవాల్సిందే. జల్లూరు గ్రామానికి చెందిన ఈ తాడిపెద్ద గ్రామస్తులతో పాటు నర్సీపట్నం పోలవరం రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులపై దాడి చేస్తూ ఉండడంతో ఈ క్షణాన ఎవరిపై ఎటువంటి దాడికి పాల్పడుతుందోనని గ్రామస్తులు, ప్రయాణికులు బిక్కు బిక్కు వెళుతున్నారు. ఇటీవల కోటవురట్ల గ్రామానికి చెందిన జవ్వాది ప్రకాష్ అనే వ్యక్తిని పొడిచి చంపడంతో తీవ్ర భయాందోళన చెదుతున్నారు. జల్లూరు గ్రామంలో వారపుసంత వచ్చే దుకాణదారులు, కొనుగోలుదారులపై దాడికి యత్నిస్తూ ఉండటం తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. పశువులపై కూడా దాడికి యత్నిస్తూ ఉండటంతో రైతులకు ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితుల్లో ఆందోళన చెబుతున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని పలువురు కోరారు.

సంతలో సంచరిస్తున్న తాడిపెద్దు

సిఎం పర్యటనను విజయవంతం చేయండి

-జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాశక్తి-పాడేరు:ఈ నెల 21న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జిల్లాలో పర్యటించే అవకాశ ముందని, విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం క్యాంపు కార్యాలయం నుండి జిల్లా అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి 21న ఉదయం 11.00 గంటలకు చింతపల్లి చేరుకొని ఆశ్రమ స్కూల్‌లో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తారన్నారు. అనంతరం డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. ఎటువంటి లోటు పాట్లు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. హెలిపాడ్, బారి కేడింగ్ ఏర్పాటు చేయాలని ఇఇని ఆదేశించారు. బారికేడింగ్, వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేయాలన్నారు. రహదారికి ఇరువైపులా తుప్పలను తొలగించాలని ఆదేశించారు. సభాస్థలిలో ఎగుడు దిగుడులు లేకుండా మైదానాన్ని తీర్చిదిద్దాలని గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ అధికారులను, పాఠశాల సుందరీకరణను విద్యాశాఖ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటి వరకు నాలుగు లక్షల ఎకరాలకు అటవీ హక్కు పత్రాలు మంజూరు చేయటం జరిగిందని, మరో 500 మందికి హక్కు పత్రాలు ముఖ్యమంత్రి చేతులమీదుగా అందించటానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సుమారు పది వేల మంది ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి నీటి కొరత లేకుండా నీటి సరఫరా చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. ఉన్నత స్థాయి అధికారులను నోడల్ అధికారులగా నియమించారు.